జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 307 | హైదరాబాద్, ఆగష్టు 27 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# సుప్రీంకోర్టులో లైవ్ స్ట్రీమింగ్..

## 71 ఏళ్ల చరిత్రలో తొలిసారి



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: 71 ఏళ్ల సుప్రీంకోర్టు చరిత్రలో తొలిసారి విచారణలు లైవ్‌లో ప్రసారం చేశారు. అయితే ఇవాళ లైవ్ స్ట్రీమింగ్‌ను కేవలం సీజేఐ ఎన్వీ రమణ వీడ్కోల కోసం మాత్రమే వాడారు. సంప్రదాయం ప్రకారం.. సీజేఐ ఎన్వీ రమణతో పాటు తదుపరి సీజే ఉన్న ధర్మాసనం విచారణను ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఎన్వీ రమణ ఇవాళ రిటైర్ అయిన విషయం తెలిసిందే. జస్టిస్ యూయూ లలిత్ 49వ సీజేగా విధులు నిర్వర్తించనున్నారు. ఎన్ఐసీ వెబ్ పోర్టల్‌లో ఈ కార్యక్రమాన్ని లైవ్ చేశారు.రాజ్యాంగపరంగా కీలకమైన కేసులకు సంబంధించిన విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేందుకు గతంలో త్రిసభ్య ధర్మాసనం అనుమతి ఇచ్చింది. 2018, సెప్టెంబర్ 26వ తేదీన అప్పటి సీజే దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖాన్‌విల్కర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం ఆ తీర్పును వెలువరించింది. అయితే సీజేఐ రమణ రిటైర్మెంట్ లోపే లైవ్ ప్రసారాలను ప్రారంభించాలని గతంలో సుప్రీంకోర్టు తీర్మానించింది. కేసుల లైవ్ ప్రసారాల కోసం సుప్రీంకోర్టుకు చెందిన ఈ-కమిటీ ఇండిపెండెంట్ ఫ్లాట్‌ఫామ్‌ను డెవలప్ చేసింది.

**12 ఏళ్ల వయసులో ఏబీసీడీలు నేర్చుకున్నాను**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ వీడ్కోలు సభను సుప్రీంకోర్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిలో తన ప్రస్థానం గురించి వివరించారు. తనకు, తన కుటుంబానికి ఆశీర్వచనాలు అందించేందుకు ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తన జీవిత ప్రయాణం కృష్ణా జిల్లాలోని పొన్నవరం అనే మారుమూల గ్రామంలో మొదలైందని ఎన్వీ రమణ గుర్తు చేసుకున్నారు. "మా ఊరిలో విద్యుత్ సౌకర్యం, రోడ్డు సౌకర్యం, కనీస వసతులు ఉండేవి కావు.

(మిగతా 3..)

# బిజెపి సభకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



వరంగల్, ప్రజాపాలన ప్రతినిధి: వరంగల్ బీజేపీ సభకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే కొన్ని షరతులు విధించారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని, సభలో ఎలాంటి ఘటనలు జరిగినా పిటిషనర్లదే బాధ్యత అని న్యాయస్థానం స్పష్టం చేసింది. సభకు వచ్చే వీఐపీలతో పాటు హాజరయ్యే వారందరి వివరాలు పోలీసులకు అందజేయాలని చెప్పింది. వర్సిటీలో జరుగుతున్న పరీక్షలకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అంబులెన్స్ సర్వీసులకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పార్కింగ్ సమస్యలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో శనివారం భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు బీజేపీ సిద్ధమైంది. అయితే సభకు పోలీసుల పర్మిషన్ లేదన్న కారణంతో కాలేజీ ప్రిన్సిపల్ అనుమతి రద్దు చేశారు. దీంతో బీజేపీ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. మీటింగ్?కు పర్మిషన్ ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలంటూ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.

## కాంగ్రెస్ కు మరో షాక్..

# ఆజాద్ రాజీనామా..



దిల్లీ ప్రజాపాలన ప్రతినిధి:: ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది.మరో దిగ్గజ నేత ఆ పార్టీని వీడారు. సీనియర్ నేత గులామ్ నబీ ఆజాద్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీకి, పదవులకు రాజీనామా చేసినట్లు ఆయన అధిష్ఠానానికి లేఖ పంపారు. ఈ సందర్భంగా పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఆజాద్ తీవ్ర విమర్శలు చేశారు. రాహుల్ రాకతోనే పార్టీ నాశనం మొదలైందంటూ మండిపడ్డారు. పరిణతి లేని రాహుల్ నాయకత్వంతోనే తాను పార్టీ నుంచి వైదొలుగుతున్నట్లు స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన నాలుగు పేజీల రాజీనామా లేఖను సోనియా గాంధీకి పంపించారు. దీనిలో కాంగ్రెస్ పార్టీలో మార్పులను సూచించేందుకు గతంలో నిర్వహించిన మేధోమథనంలోని అంశాలు అమలు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వాటిని కనీసం పరిశీలించేందుకు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఈ ఏడాది మార్చిలో గులాం నబీ ఆజాద్ కాంగ్రెస్ సహా అన్ని రాజకీయ పార్టీల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల్లో విభజన తీసుకొచ్చేందుకు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అప్పట్లో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీతో సమావేశం అయిన కొద్ది రోజులకే ఈ వ్యాఖ్యలు చేయడంతో ఆయన రాజకీయాల నుంచి వైదొలగుతారనే ప్రచారం జోరుగా సాగింది. ఆయన్ని ఇటీవల పార్టీ జమ్ముకశ్మీర్‌లో ఎన్నికల ప్రచార కమిటీ ఛైర్మన్‌గా నియమించగా.. కొన్ని గంటల్లోనే ఆ పదవికి రాజీనామా చేసి సంచలనం సృష్టించారు..

# సిటీ కాలేజీ పూర్వ వైభవానికి ప్రభుత్వం కృషి: హరీశ్ రావు



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్‌లోని సిటీ కాలేజీ పూర్వ వైభవానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది. అందుకు తగ్గ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. సిటీ కళాశాల, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన శత వసంతాల వేడుక 'మెగా ఫెస్ట్ 2022' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒక విద్యా సంస్థ వస్తే ఆ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది. విద్య గొప్ప మార్పులకు, వెలుగులకు కారణం అవుతుంది. ఇందుకు సిటీ కాలేజీ ఒక నిదర్శనం అన్నారు. వందేళ్ల కింద నిజాం స్థాపించిన ఈ కాలేజీ నుంచి ఎంతోమంది మేధావులు, విద్యావంతులు వచ్చారు.వారు విద్య, రాజకీయ, పరిశోధన వంటి అనేక రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరారు. సిటీ కాలేజీ చదువుకు మాత్రమే కాదు.. సామాజిక ఉద్యమాలకు వేదిక అని పేర్కొన్నారు. జయశంకర్ సార్ తరచూ సిటీ కాలేజీ గురించి చెప్పేవారు. కాలేజీలో రూ. 8కోట్లతో కొత్త బ్లాక్ నిర్మాణం ప్రభుత్వం చేస్తున్నది.వందేళ్ల చరిత్ర ఉన్న ఈ భవన పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.



## సైనికులను గౌరవించుకోవాలి..: కేటీఆర్

హైదరాబాద్ : అమరవీరుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా, ఇతర సదుపాయాలను నిలిపివేసి, కేవలం ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని కర్ణాటక కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ స్పందించారు. జాతీయవాదం గురించి పెద్దగా మాట్లాడే పార్టీ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అవమానకరమని కేటీఆర్ ట్వీట్ చేశారు. సాయుధ దళాల్లో పని చేసిన సైనికులను మనం గౌరవించుకోవాలి కానీ ఆర్థిక భారంగా పరిగణించరాదు అని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని కర్ణాటక ప్రభుత్వం ఉపసంహరించుకుంటుందని ఆశిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వాల సీరియల్ కిల్లర్ బిజెపి : కేజ్రీవాల్



న్యూఢిల్లీ : బిజెపి ఒక సీరియల్ కిల్లర్ అని, అది అన్ని ప్రభుత్వాలను హత్య చేస్తుందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. శుక్రవారం జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'బిజెపి అనేక ప్రభుత్వాలను నేలమట్టం చేసింది. ఇప్పుడు వారి దృష్టి ఢిల్లీపై పెట్టారు. మన దేశంలో ప్రభుత్వాల సీరియల్ కిల్లర్ ఉంది. నమూనా అదే' అని అన్నారు. గత కొన్నేళ్లలో బిజెపి 277 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిందని ఆరోపించారు. ఢిల్లీలో బిజెపి నిర్వహిస్తున్న 'ఆపరేషన్ లోటస్'పై చర్చించడానికి ఆప్ ప్రభుత్వం ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. తమ ప్రభుత్వాన్ని కూల్చడానికి 40 మంది ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ. 20 కోట్లు చొప్పున లంచం ఇవ్వడానికి బిజెపి ప్రయత్నించిందని కేజ్రీవాల్ అన్నారు. ఎమ్మెల్యేలను కొనడానికి బిజెపికి అంత నగదు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. 'జిఎస్‌టి, ద్రవ్యోల్బణం నుంచి మొత్తం సొమ్మును కేంద్రప్రభుత్వం ఎమ్మెల్యేలను కొనడం, తమ బిలియనీర్ స్నేహితుల రుణాలను రద్దు చేయడం కోసం వ్యయం చేస్తోంది' అని అన్నారు.

## శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియాలో ఫెస్టివల్ ఆఫ్ గ్లోబ్ వేడుకలు




ఉత్తర కాలిఫోర్నియా : శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియాలోని ఫ్రీమాంట్ నగరంలో "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్థానిక భారతీయ సాంస్కృతిక సంస్థలు తమ తమ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే శకటాలతో నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. విమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ సంస్థ భారతీయ మహిళా శక్తిని ప్రపంచానికి తెలియజెప్పేలా శకటాన్ని రూపొందించారు. "రాణి రుద్రమ దేవి" తో వివిధ రంగాలలో రాణించిన "ఇందిరా గాంధీ', ప్రతిభ పాటిల్, మదర్ థెరిసా, ప్రియా జింగన్, కిరణ్ బేడి, కల్పనా చావ్లాల ప్రతిమలతో అలంకరించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శకటంతో పాటు ఆ సంస్థ సేవ కార్యక్రమాలకుగానూ " బెస్ట్ కమ్యూనిటీ సేవ" అవార్డును అందుకుంది. శకటంలో వివిధ నాయకుల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్న చిన్నారులను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 2వేల మంది హాజరయ్యారు.

# జార్ఖండ్ సీఎంపై అనర్హత వేటు



న్యూఢిల్లీ: జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై అనర్హత వేటు పడింది. అక్రమ మైనింగ్ కేసులో సోరెన్‌పై వచ్చిన ఆరోపణలు నిజమని నిర్ధారణ కావడంతో ఆయన శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం జార?ండ్ గవర్నర్ రమేశ్ బయాస్‌కు సిఫారసు చేసింది. దాంతో గవర్నర్ ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కింద సోరెన్‌పై అనర్హత వేటు వేశారు.దాంతో జార్ఖండ్ లో రాజకీయ సంక్షోభం ఏర్పడింది.జార్ఖండ్ తదుపరి సీఎం ఎవరనే దానిపై చర్చ మొదలైంది. హేమంత్ సోరెన్ వైదొలిగితే ఆయన సతీమణికి సీఎం పదవి కట్టబెట్టే అవకాశాలున్నట్లు చర్చ జరుగుతున్నది. ఈ ఉదయం సంకీర్ణ ప్రభుత్వ ఎమ్మెల్యేలతో సోరెన్ సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. ఆ చర్చల్లో ఏం జరిగిందన్నది బయటకు వెల్లడి కాలేదు.



## ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ డిమాండ్**



మంచిర్యాల టౌన్, ఆగష్టు 26, ప్రజాపాలన : శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం వెంటనే చెల్లించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ శ్రీరాంపూర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన సింగపూర్, తాళ్లపల్లి గ్రామాల లోని భూ నిర్వాసితులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు . ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ భూ నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం, లావన్ పట్టా, పట్టా భూములు కోల్పోయిన వారికి, సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులుగా పని చేస్తున్న వారికి కేంద్ర ప్రభుత్వంలో అమలు చేస్తున్న హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్, శ్రీరాంపూర్ జి యం లను కలువ నున్నట్లు తెలిపారు.

## 133వ రోజుకు చేరిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర

**వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ పి సుధారాణి**



వికారాబాద్ బ్యూరో 26 ఆగష్టు ప్రజా పాలన : టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను చూసిన ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ పి సుధారాణి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో వై.ఎస్.ఆర్.టి.పి వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల తన 133వ రోజు ప్రజాప్రస్థానం పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ పి సుధారాణి మాట్లాడుతూ వైఎస్ షర్మిల పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కొనియాడారు. ప్రజా ప్రస్థానం పాదయాత్ర జన సందోహంతో కిటకిటలాడుతుందని పేర్కొన్నారు ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా పాదయాత్ర రామదండులా కొనసాగుతుందని స్పష్టం చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు చేదోడువాదాడుగా నిలుస్తామని వివరించారు వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిల పాదయాత్రకు ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో మళ్లీ వైఎస్ పాలన వస్తుందని ప్రజల విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైఎస్ షర్మిల పాదయాత్రలో అడుగులో అడుగు వేసి ముందుకు కదులుతున్నామని వెల్లడించారు.

## మదర్ తెరిసా జయంతి సందర్భంగా శాంతి నిలయంలో పండ్లు పంపిణీ



బోనకల్, ఆగష్టు 26 ప్రజా పాలన ప్రతినిధి: మాతృమూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని గల శాంతి నిలయంలో జనసేన మండల కమిటీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ ప్రేమ, శాంతిని ఏర్పరుస్తూ ఈ ప్రపంచంలో ఐక్యమత్యానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ అంటూ ఎంతో మంది అనాధలకు ప్రేమ పంచిన మథర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆ గొప్ప ప్రేమ మూర్తికి మండల జనసేన పార్టీ తరపున ఘన నివాళిలు అర్పిస్తున్నాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి విభాగం నాయకులు గంధం ఆనంద్, షేక్ జానీపాషా, సజ్జనపు భరత్, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



ఆసిఫాబాద్ జిల్లా, ఆగష్టు 26, ప్రజాపాలన, ప్రతినిధి : ఆగస్టు 28న నిర్వహించబోయే కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 23 పరీక్ష కేంద్రాల్లో 6722 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నట్టు తెలిపారు. ఆసిఫాబాద్ లో 12 పరీక్ష కేంద్రాల్లో 3266 మంది, కాగజ్ నగర్ లో 11 పరీక్ష కేంద్రాల్లో 3456 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారన్నారు. పరీక్ష ఉదయం10 గంటల నుండి, మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించబడుతుందని, విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 9 గంటలకే చేరుకోవాలన్నారు. కోవిడ్ నిబంధనల మేరకు విద్యార్థులు మాస్కు ధరించాలని, సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఆసిఫాబాద్ జిల్లా, ఆగస్టు26 , ప్రజాపాలన, ప్రతినిధి : జిల్లాలో పూర్తిస్థాయి పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో అన్ని శాఖల అధికారులు సమన్యాయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్లో గల రైతు వేదికలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభల ద్వారా గ్రామపంచాయతీలలోపారిశుద్ధ్య కార్యక్రమాలను గుర్తించి పనులు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, కమిటీ సభ్యులు వారికి కేటాయించిన మండలాలలోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో, ఏర్పాటుచేసిన మరుగుదొడ్లు, మురుగు నీటి తరలింపు, ద్రవ వ్యక్త పదార్థాల నిర్వహణ అంశాలపై పరిశీలన పూర్తి చేసి అప్ లోడ్ చేయాలనిఅధికారులకు సూచించారు. జిల్లాలో ప్రస్తుతం విస్తరించిన సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధుల నియంత్రణ కొరకు గ్రామస్థాయి నుండి పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టారని తెలిపారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, తదితర విషజ్వరాల నియంత్రణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టి అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల లోపరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 12 నుండి 18 సం ఉన్న పిల్లలకు మొదటి, రెండవ డోసులు వారం రోజుల్లోపు పూర్తిచేయాలని, ఫ్రంట్లైన్ వర్కర్లకు మూడో త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరాతో ఆపన్న హస్తం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 26 ఆగష్టు ప్రజా పాలన : వృద్ధులకు ఒంటరి మహిళలకు వితంతువులకు వికలాంగులకు ఆసరా పెన్షన్లు సిఎం కేసీఆర్ మంజూరు చేసి ఆర్థికంగా చేదోడుగా నిరుస్తున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ అధ్యక్షతన మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాదిరీగ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ 182 మందికి ఆసరా పెన్షన్లు మంజూరైన ధృపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్లూరు గ్రామంలో 182 మొగిలి గుండ్ల గ్రామంలో 29 మందికి మొత్తం 211 మందికి ఆసరా పెన్షన్ల ధూపత్రాలను అందజేశామని పేర్కొన్నారు. జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కుటుంబ భారాన్ని భుజస్కంధాలపై మోసిన వయోవృద్ధులకు సీఎం కేసీఆర్ కొండంత అండగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. అలసిన గుండెలకు వృద్ధాప్యంలో వెన్నుదన్నుగా నిలుస్తున్నారని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా లిగౌరవప్రదమైన పెన్షన్లి అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. అనంతరం పట్లూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో లి75వ స్వతంత్ర భారతలి వజ్రోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోయిజ్ ఎంపిటిసి స్వప్న సురేష్ జడ్పిటిసి మధుకర్ వైస్ ఎంపిపి మోహన్ రెడ్డి రైతు సమితి మండల అధ్యక్షుడు నాయబ్ గౌడ్ ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లేశం మాజీ వైస్ ఎంపిపి అంజయ్య గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాల ఎంపిటీసీలు సొసైటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మధిర రూరల్ ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి మండలంలోని శుక్రవారం నాడు కాంగ్రెస్ కార్యాలయంలో పలువురికి సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను శుక్రవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందలపాడు గ్రామానికి చెందిన నంద్రు బ్రహ్మాజీ కి 19 వేల ఐదు వందల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైనట్లు వారు తెలిపారు. నియోజకవర్గ ప్రజల కష్ట కాలంలో భట్టి విక్రమార్క నిరంతరం అండగా ఉంటూ ఆపదలో ఉన్న అనేక మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేసినట్లు వారు పేర్కొన్నారు. భట్టి విక్రమార్క నిరంతరం కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా రని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు పట్టణ మైనార్టీ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కోట డేవిడ్ సామినేని నాదం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు శుభకార్యాలకు హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయల...




పాలేరు ఆగష్టు 26 ప్రజాపాలన ప్రతినిధి: నేలకొండపల్లి మండలం పరిధిలోని పలు గ్రామాల్లో ఈరోజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు పర్యటించారు సుర్దేపల్లి గ్రామంలో నాచేపల్లి గ్రామానికి చెందిన రాయబరపు అశోక్-ప్రగతి గార్ల కుమారుడి అన్నప్రసాన్న కార్యక్రమానికి హాజరై చిన్నరుడిని ఆశీర్వదించారు..చెరువుమాదారం గ్రామంలో కలకోండ రంగయ్య-వెంకటనర్సమ్మ గార్ల కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులు రవీంద్ర-శీరిష లను ఆశీర్వదించిన ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,ఖమ్మం జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు,ఈవురి శ్రీనివాస రెడ్డి,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గం యస్.సి సెల్ మాజి అధ్యక్షులు సూరేపల్లి రవి,నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్,నేలకొండపల్లి మండల యస్.సి సెల్ అధ్యక్షులు జిల్లపల్లి నాగేశ్వరరావు,మంగాపురం తండా గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సీత్య,నందిగామ సత్యం,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,యాతాకుల శ్రీనాద్,తదితరులు పాల్గొన్నారు....

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లు ఇవ్వాలని ఎంఈఓ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 26ప్రజాపాలన ప్రతినిధి:మధ్యాహ్న భోజన కార్మికులకు పాఠశాలలు ప్రారంభమైనప్పటి నుంచి, ఇప్పటివరకు ఎటువంటి బిల్లులు రాకపోవడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు వడ్డీల అప్పులు తెచ్చి, ఒంటి మీద ఉన్న బంగారాన్ని కుదవబేట్టి విద్యార్థులకు వంట చేసి పెడుతున్నారు. దీనికి తోడు ప్రతి స్కూల్లో మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని ప్రధానోపాధ్యాయులు కండిషన్లో భరించలేక అప్పుల పాలవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వంటకు సంబంధించిన ఎటువంటి సౌకర్యాలు ఇవ్వకుండా, గ్యాస్ వంట సామాన్లు కూరగాయలు ప్రతిదీ బయటకు అని తీసుకురావాల్సిందే కాబట్టి చారన కూరకు బారణ మసాలా లాగా, మధ్యాహ్న భోజన కార్మికులను ఈ ప్రభుత్వం పట్టి పీడిస్తుంది, ఈరోజు ధర్నాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏర్పుల నరసింహ సిఐటియు జిల్లా నాయకులు, కార్మికులు రమాదేవి, మంజుల, సరూప రంగమ్మ, భాగ్యమ్మ, లక్ష్మమ్మ, అనేకమంది మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే నాకు ఆత్మహత్య చరణమని ఆవేదన వ్యక్తం చేశారు కావున ప్రభుత్వ స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరారు.

## జాతీయ కార్మిక సంఘాలు మెరుగైన వేతన ఒప్పందం సాధించాలి: మల్రాజు శ్రీనివాసరావు



బెల్లంపల్లి, ఆగస్టు 26 , ప్రజా పాలన ప్రతినిధి: సింగరేణి కార్మికులకు జాతీయ కార్మిక సంఘాలు అనే చెప్పుకునే సంఘాలు ఇప్పటికైనా మెరుగైన వేతన ఒప్పందం సాధించాలని, ఒప్పందకాల పరిమితి దాటి 14 నెలలు గడుస్తున్నప్పటికీ కూడా జాతీయ సంఘాలు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం కార్మికులకు ద్రోహం చేయడమే అని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు మల్రాజు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నాడు ఖైరిగూడ ఓసీపీలో జరిగిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడారు, సెప్టెంబర్ లో జరగబోయే వేతన సవరణ సమావేశంలో నైన జాతీయ సంఘాలు మెరుగైన వేతనం ఒప్పందం సాధించుకు రావాలని అన్నారు. దేశంలోని ఈ బొగ్గు సంస్థలో లేనటువంటి అనేక హక్కులను టిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ వచ్చిన తర్వాతనే అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఖైరిగూడ ఫిట్ కార్యదర్శి కార్నాథం వెంకటేశం, కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి సంఘంప్రకాష్ రావు, 11 మెన్ కమిటీ సభ్యులు ధరావత్ మంగీలాల్ , అంజయ్య ,జీఎం కమిటీ సభ్యులు గజెల్లీ చంద్రశేఖర్, మారిన వెంకటేశ్వర్లు ,కోగిలాల రవిందర్, అదనపు ఫిట్ కార్యదర్శులు మాసాడి నారాయణ, భాస్కరాచారి,బొంగు వెంకటేష్, ఖైతే స్వామి,సేఫ్టీ కమిటీ ,మైన్స్ కమిటీ, క్యాంటీన్ కమిటీ సభ్యులు అన్నం లక్ష్మయ్య, ఈపి ఆపరేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు ప్రారంభించిన కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 26ప్రజాపాలన ప్రతినిధి.తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21 వ వార్డు జన చైతన్య కాలనీలో ఈరోజు సిసి రోడ్డు పనులు జరిగింది 20 లక్షలు మంజూరైన నందున సాగర్ రోడ్డు నుండి శోభ ఇంటి వరకు ప్రారంభించారు. మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ గారు కాలనీవాసులు లోహిత్ రెడ్డి వెంకట్ రెడ్డి రమేష్ బాబు వర్క్ ఇన్స్పెక్టర్ లింగం రేవతి కాలనీవాసులు పాల్గొన్నారు .

## శ్మశాన వాటికలను మోడ్రన్ శ్మశాన వాటికలుగా అభివృద్ధి చేయండి



వేడిపల్లి, ఆగస్ట 26 (ప్రజాపాలన ప్రతినిధి ):ఉప్పల్ డివిజన్లోని అన్ని శ్మశాన వాటికలను మోడ్రన్ శ్మశాన వాటికలుగా తీర్చిదిద్దాలని స్థానిక కార్పొరేటర్ మందమూళ్ళ రజితపరమేశ్వర్ రెడ్డిజీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ ను కోరారు. శుక్రవారం ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి (లింగోజిగూడ కార్పొరేటర్ )జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ ను కలిసి శ్మశాన వాటికలను మోడ్రన్ శ్మశాన వాటికలుగా తీర్చిదిద్దాలని వినతిపత్రం అందజేశారు.

# వినాయక చవితి పందిళ్ళు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి



మధిర ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ మండలం పరిధిలో శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో ఆగస్టు 31 నుండి జరుగనున్న వినాయక చవితి నవరాత్రి వేడుకలకు వినాయక పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వాహకులు తప్పని సరిగా వివిధ శాఖల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని తహసిల్దార్ రాంబాబు ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి కమిషనర్ అంబటి రమాదేవి ఎస్సై సతీష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటీలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రతి సంవత్సరం మాదిరిగా మున్సిపల్, పంచాయతీ, ఫైర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ శాఖ నుండి ముందుగా అనుమతి పొందాలన్నారు. అదేవిధంగా నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మరియు ప్రమాదాలు జరుగకుండా మరియు ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ క్రింది తెలియజేసిన కొన్ని నియమ నిబంధనలు మరియు భద్రతా చర్యలను ఉత్సవ నిర్వాహకులు పాటించాలని వారు సూచించారు.నియమ నిబంధనలు, ముందస్తు జాగ్రత్తలువినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళను ఏర్పాటు చేసుకోవడానికి మరియు ఊరేగింపునకు తప్పని సరిగా పోలీసువారి అనుమతి తీసుకోవాలన్నా తీసుకోవాలన్నాక వినాయక చవితి పందిళ్ళ ఏర్పాటుకు ముందుగా మున్సిపాలిటీ, ఫైర్, ఎలక్ట్రికల్ మరియు పంచాయితీ శాఖల అనుమతి పొందిన తరువాత మాత్రమే పోలీస్ శాఖ అనుమతి పొందవలసి వుంటుందన్నారు. మండపాల వద్ద శబ్ధకాలుష్య క్రమబద్ధీకరణ మరియు నియంత్రణ నింబంధనలు ప్రకారం రెసిడెన్సియల్ ఏరియా నందు పగలు 55, రాత్రి 45 డెసిబల్స్ కు మించకుండా ఉండే విధంగా బాక్స్ టైపు స్పీకర్లను ఉపయోగించాలని వారు సూచించారు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలనువిధిగా తెలియజేయాలన్నా మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రతలు పాటించాలన్నారు. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలన్నారు. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండాలని, మండపాల వద్ద ఏ విధమైన అగ్ని ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపం యొక్క పటిష్టతను దృష్టిలో ఉంచుకుని పూజ నిర్వహించే సమయంలో మండపంపై ఎక్కువ మంది జనం లేకుండా చూడాలని,వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదని వారు తెలిపారు. వినాయక పందిళ్ళ వలన ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదని, ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం, ప్లకార్డులు మరియు బ్యానర్లు ప్రదర్శించడం చేయరాదన్నారు. పరిసర ప్రాంతాల్లో అనుమానిత క్రొత్త వ్యక్తుల సమాచారం గురించి గాని వదలి వేసిన వస్తువుల గురించి గాని ఉత్సవ నిర్వాహకులు వెంటనే పోలీసు వారికి తెలియజేయాలన్నారు. విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో ఎక్కువ శబ్దాలు వచ్చే లౌడ్స్పీకర్లు డిజె ఉపయోగించడం, చేయరాదని,పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా మరియు మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలని వారు తెలిపారు. వినాయక ఉత్సవ వేడుకల సందర్భంగా పట్టణ ప్రజలకు ట్రాఫిక్ పరిస్థితికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉత్సవ నిర్వాహకులు పైన పేర్కొన్న ముందస్తు జాగ్రత్తలు పాటించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అధికారి వెంకటేశ్వరావు విద్యుత్ అధికారులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



కరీంనగర్ ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి :అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సమాజంలో,కుల నిర్మూలన అంతరానితనాన్ని దూరం చేసేందు కృషి చేసిన మహనీయుడని అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మేడి మహేశ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మానకొండూర్ మండలకేంద్రంలో జరిగిన సంఘం నియోజక వర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలను పెంపొదింపే విదంగా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు సేవలు మరువ లేనివని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనిల్,ఎల్కపల్లి తిరుపతి,కొమురయ్య తదితరులు పాల్గోన్నారు.

## వీఆర్ఏ నిరవధిక సమ్మె 33వ రోజు అవుతున్న పట్టించుకోని ప్రభుత్వం




ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 26ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని వీఆర్ఏ 33వ రోజు కు అవుతున్న పట్టించుకోని ప్రభుత్వం అధికారులు తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ గా వెళ్లి వీఆర్ఏలు నిరసన వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ యాచారం మంచాల్ ఇబ్రహీంపట్నం మండలాల వీఆర్ఏలు రంగారెడ్డి జిల్లా కన్వీనర్ ప్రసాద్, ఇబ్రహీంపట్నం డివిజన్ వీఆర్ఏల జేఏసీ చైర్మన్ బుద్ధి రాజేష్, ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు చీమల పరమేశ్వర్, మంచాల మండల అధ్యక్షుడు పంది నాగరాజు, యాచారం మండల అధ్యక్షుడు ఎర్ర జంగయ్య,వీఆర్ఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరుకూరి రాజుకు శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానం



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 26ప్రజాపాలన ప్రతినిధి.ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో మంచాల మండంలోని చెన్నారెడ్డి గూడ గ్రామ బహుజన నాయకుడు వికే ప్రసాద్ బహుజన సమాజ్ పార్టీలో చేరారు. ఇబ్రాహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జి పల్లాటి రాములు మరియు జిల్లా నాయకులు చెరుకూరి రాజు ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీలో చేరారు, బీఎస్పీ రాష్ట అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో మాత్రమే బహుజన ప్రజల జీవితాలు మారుతాయని బహుజన రాజ్యం కోసం నేను పనిచేస్తానని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మచ్చ మహేందర్, సుధాకర్ రెడ్డి , భరత్ మిగత సభ్యులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




మంచిర్యాల బ్యూరో, ఆగస్టు26, ప్రజాపాలన:అంతర్జాతీయ వాసవీక్లబ్ ఆదేశానుసారం బెల్లంపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మానసిక వికలాంగులకు చదువుకునేందుకు వీలుగా ఉండేలా శుక్రవారం స్టడీమెటీరియల్ అందజేశారు. వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ బాల సంతోష్ ఆధ్వర్యం లో అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు రేణికుంట శ్రీనివాస్ నేతృత్వంలో బెల్లంపల్లి వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, దాత రీజియన్ ఛైర్మన్ పెద్ది రాజేందర్ లు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ బాల సంతోష్ మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ రకాల సేవలను నిర్వహిస్తున్న వాసవీక్లబ్ రికార్డు స్థాయి లో అన్ని ప్రాంతాలలోని మానసిక వికలాంగులకు సహాయంగా ఉండాలనే లక్ష్యంగా వారిని విద్యావంతులను చేయాలనే ఉద్దేశ్యంతో మానసిక వికలాంగులు చదువుకునేందు వీలుగా ఉండే పుస్తకాలు, వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా మానసికంగా బుద్ధి ఎదగని ఏడు సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అక్షరాలు నేర్చుకునే స్థాయి నుండిచదువు. ఆడుతు పాడుతు నేర్చుకునే వీలు కల్పించే వస్తువులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ బెల్లంపల్లి కోశాధికారి రాచర్ల సంతోష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి వంశీకృష్ణ, పాఠశాల నిర్వాహకులు సదానందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మా న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చండి
### ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా శ్రామిక్ యూనియన్




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):కరోనా సమయంలో సైతం బాధ్యతలు నిర్వర్తించిన తమ న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలంటూ రెండు తెలుగు రాష్ట్రాల ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా శ్రామిక్ యూనియన్ నాయకులు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఖలీం అహ్మద్,శివ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాన పని సమాన వేతనం తమకు కూడా వర్తింపజేయాలని, పర్మనెంట్ ఉద్యోగాలు కల్పించాలని, ప్రభుత్వ పథకాలను అమలు పరుచుటలో శ్రామికుల పాత్ర మరువొద్దన్నారు. కార్మిక, కర్షక వర్గాల శ్రేయస్సు చూడాల్సిన భాధ్యత ప్రభుత్వాలదే అన్నారు. ఈ నెల 29 నుండి నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా శ్రామిక్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 26 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపములో గల మహాలక్ష్మి దేవాలయం లో శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు చేపట్టారు. శ్రావణ మాసం చివరి రోజు సందర్భంగా మహాలక్ష్మి ఆలయ అర్చకుడు శ్రీధర్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక గా నైవేద్యం సమర్పించి, మహిళలతో కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కుంకుమ పూజ కార్యక్రమం లో మహిళలు మమత, రమా, పాత ఛాయా, గీత, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిసా గోల్డ్ మెడల్ అవార్డు ప్రధాన ఉత్సవం



రాజేంద్రనగర్ 26 ఆగస్టు ప్రజా పాలన ప్రతినిధి: మదర్ తెరిసా జన్మదిన సందర్భంగా న్యూ లైఫ్ థీలజికల్ యూనివర్సిటీ కాలిఫోర్నియా రవీంద్ర భారతి ఆడిటోరియంలో మదర్ తెరిసా గోల్డ్ మెడల్ అవార్డు ప్రధాన ఉత్సవం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ హాస్యనటులు డాక్టర్ గౌతమ్ రాజు యూనివర్సిటీ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ బిషప్ జోసెఫ్ పాలంగి స్పెషల్ గెస్ట్ మిస్సి మినిస్ట్రీస్ డైరెక్టర్ విశాఖపట్నం డాక్టర్ . గొర్లె టైటస్ఈ సందర్భంగా అనేక సేవల గుర్తించి రెవరెండ్ డాక్టర్ పి సుందర్ శామ్యూల్ రాజ్ రాజమండ్రి హోలీ పెంతు కోస్ట్ డైరెక్టర్ వారికి మదర్ తెరిసా గోల్డ్ మెడల్ అవార్డు పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాకు సహకరించిన నన్ను గుర్తించిన న్యూ లైఫ్ ది లాజికల్ యూనివర్సిటీ వారికి ప్రత్యేకము వందనాలు తెలియజేయుచున్నానన్నారు.

## సుప్రీంకోర్టులో లైవ్ స్ట్రీమింగ్..

(మొదటి పేజీ తరువాయి)

తొలిసారి నేను మా ఊళ్లో కరెంటును 12 ఏళ్ల వయసులో చూశాను. సరిగ్గా అదే ఏడాది నేను మొదటిసారి ఇంగ్లిష్ ఏబీసీడీలను నేర్చుకున్నాను” అని బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. జీవితంలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా ధైర్యంగా నిలబడాలనే పాఠాన్ని తనకు గురువులు, తల్లిదండ్రులు నేర్పించారన్నారు. జీవిత అనుభవాలు కూడా తనకు అదే విషయాన్ని నేర్పాయని పేర్కొన్నారు. “తొలితరం లాయర్ గా నేను కెరీర్ ను ప్రారంభించినప్పుడు అడుగడుగునా సవాళ్లు ఎదురయ్యాయి. వాటిని ఓపికతో అధిగమించాను. విజయానికి షార్ట్ కట్ లేదని గుర్తించాను. కష్టపడటం ఒక్కటే మార్గమని తెలుసుకున్నాను” అని ఎన్వీ రమణ వివరించారు.
“నేను 17 ఏళ్ల వయసులోనే 10వేల మంది కార్మికులు సభ్యులుగా ఉన్న ట్రేడ్ యూనియన్ ను ముందుండి నడిపాను . అదే సమయంలో విద్యార్థులు, ఉద్యోగులు, రైతు సంఘాల తరఫున పోరాడాను” అని చెప్పారు. “ఎమర్జెన్సీ సమయంలో ఇబ్బందిపడిన ఎంతోమందిలో నేను కూడా ఒకణ్ని. ఆ సమయంలో ఒక విద్యా సంవత్సరాన్ని నష్టపోయాను. ఒంటరిగా మిగిలిన సందర్భాల్లో.. ఎవరితోనూ ఏమీ చెప్పుకోలేని పరిస్థితుల్లో.. ఎలా మసులుకోవాలి ? అనేది నాకు ఎమర్జెన్సీ సమయంలో తెలిసొచ్చింది” అని ఆయన తెలిపారు.



ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 27, ఆగష్టు 2022

## న్యాయ వ్యవస్థలో తెలుగు తేజం

మనదేశ సర్వోన్నత న్యాయస్థానంలో తెలుగు జాతి కీర్తి పతాకం ఎగరేసిన న్యాయకోవిదుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ. 55 ఏళ్ళ సుదీర్ఘకాలం తర్వాత జస్టిస్ కోకా సుబ్బారావు అనంతరం రెండవ తెలుగు సీజేఐగా ఆయన ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతితో ప్రమాణం స్వీకారం చేయించిన తొలి తెలుగు సీజేఐగా జస్టిస్ రమణ చరిత్ర పుటల్లోకి ఎక్కారు.న్యాయవాదిగా, బార్ కౌన్సిల్ ఛైర్మన్‌గా, హైకోర్టు, సుప్రీంకోర్టులకు ప్రధాన న్యాయమూర్తిగా అంచెలంచెలుగా ఎదిగిన రమణ జీవితంలో రావిశాస్త్రి రచనల ప్రభావం ఎంతగానో ఉంది. ఆ మహారచయిత పేదలపక్షాన నిలిచిన న్యాయవాది. ఆయన స్ఫూర్తితో నేషనల్ జ్యుడీషియల్ అకడమిక్ కౌన్సిల్ ద్వారా జస్టిస్ రమణ పేదలకు చేరువయ్యారు. పేదల సమస్యలను లోతుగా అర్థం చేసుకునేవారు. న్యాయస్థానాలలో అయ్యే ఖర్చు భరించలేని పేదలకు కూడా న్యాయం జరగాలనే తపన వారిది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39%ఎూ% ప్రకారం ఉచిత న్యాయ సహాయం అందించాలని ఉన్నా పేదవారికి న్యాయం అందని ద్రాక్షలాగే మిగిలిపోయిందని జస్టిస్ రమణ తరచు వాపోతుంటారు.కోర్టు తీర్పులు తెలుగులో రావాలని రమణ ఆరాటపడ్డారు. ఈ విషయంలో ఆయన చూపిన చొరవ నేడు తెలుగు రాష్ట్రాల్లో జడ్జీలు తెలుగులో తీర్పు ఇచ్చేందుకు దోహదం చేసింది. వాదప్రతివాదాలు స్థానిక భాషలో జరిగినప్పుడే కక్షిదారులకు న్యాయస్థానంలో ఏం జరుగుతుందనేది తెలుస్తుందని ఆయన అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టులో ఒక దాంపత్య వివాదంలో కక్షిదారురాలు ఆంగ్లంలో భావవ్యక్తీకరణ చేయలేనపుడు తెలుగులో మాట్లాడించి ఆమె చెప్పే విషయం బెంచ్‌లోని తోటి జడ్జీలకు ఆంగ్లంలో వివరించారు. ఇలా న్యాయస్థానాలు స్థానిక భాషలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా మంచి పరిణామం. దైవభక్తి గల జస్టిస్ రమణ కోర్టును కూడా దేవాలయంగా భావించేవారు. ఇక్కడ వివక్షకు, లింగ వివక్షకు తావు లేదంటారు. ఆయన ఇచ్చిన తీర్పులు న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని నిలబెట్టేలా ఉంటాయి. సైనిక దళాలలో మహిళలకు పర్మినెంట్ కమిషన్ ఏర్పాటు చేయాలని తీర్పిచ్చిన ధర్మాసనంలో జస్టిస్ రమణ ముఖ్యులు. ఒక బీమా సంస్థ కేసులో ఇంట్లో స్త్రీ చేసే పనిని పురుషుడు ఆఫీసులో చేసే పనితో సమానంగా పరిగణించాలన్నారు. వివాహబంధాల కేసులలో దాదాపు దంపతులను ఒక్కటిగా ఉంచేందుకే ప్రయత్నించారు. ఇలా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ సమ న్యాయాన్ని పాటించేవారు. ప్రజాస్వామ్యానికి పార్లమెంట్, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ మూడు స్తంభాల్లాంటివని, వాటిమధ్య స్పష్టమైన లక్ష్మణరేఖ ఉండాలని, అనవసర జోక్యం తగదన్నారు. ఉచితాలు, సంక్షేమ పథకాలపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో సంక్షేమ పథకాల హామీలను ఉచితాల పేరుతో ఉన్నంత మాత్రాన ప్రభుత్వాలను అడ్డుకోలేమని ఆయన వాఖ్యానించారు. ప్రజాస్వామ్య మనుగడ కొనసాగాలంటే న్యాయవ్యవస్థ కీలకం అని జస్టిస్ రమణ అన్నారు. కోర్టుల పటిష్ఠతకు, పారదర్శకతకు ప్రాధాన్యత ఇచ్చారు. దేశంలో కోర్టు భవన నిర్మాణాలు అగాధంగా ఉన్నాయని, ఒకరు బయటికి వస్తేకాని తరువాత న్యాయవాది లోపలికి వెళ్ళలేని స్థితిలో న్యాయస్థానాలున్నాయని, స్త్రీ న్యాయవాదులు, కక్షిదారులు కోర్టు బయటే ఉండాల్సిన పరిస్థితి ఉందని మండిపడ్డారు. దేశంలో 16 శాతం న్యాయమూర్తుల స్థానాలు ఇప్పటికీ ఖాళీలుగా ఉన్నాయన్నారు. న్యాయవ్యవస్థలో ఖాళీలను భర్తీ చేయకపోవడం, మౌలిక సదుపాయాలు మెరుగుపరచక పోవడమే దేశంలో కేసులు పెండింగ్‌లో ఉండటానికి ప్రధాన కారణమన్నారు. ఇప్పటివరకు సీజేఐ రమణ హయాంలోనే అత్యధికంగా 100 మంది హైకోర్టు జడ్జీలు నియమితులయ్యారు, అలాగే ఐదుగురు సుప్రీంకోర్టు జడ్జీలు నియమితులయ్యారు. మౌలిక సదుపాయాల కల్పనకు జ్యుడీషియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. న్యాయవ్యవస్థకు నవీన సాంకేతికతను జోడించి ఢిల్లీ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా ఈ%--%ఫైలింగ్ ద్వారా పిటిషన్లు దాఖలు చేసేందుకు అవకాశమిచ్చారు. పారదర్శకత కొరకు న్యాయస్థానాలలో వాదనలు వినుటకు 'వర్చువల్ హియరింగ్' ఆప్‌ను సీజేఐగా ప్రారంభించారు. అదేవిధంగా సీజేఐ కార్యాలయాన్ని సమాచార హక్కు చట్టం కిందికి తెచ్చే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. న్యాయమూర్తులు ఎవ్వరికీ భయపడకుండా నిర్ణయాలు తీసుకోవాలని, న్యాయవ్యవస్థ కేవలం రాజ్యాంగానికి మాత్రమే జవాబుదారీగా ఉంటుందని తేల్చి చెప్పారు.ప్రజాస్వామ్య పరిరక్షణకై జస్టిస్ రమణ చరిత్రాత్మక తీర్పులు ఇచ్చారు. కశ్మీర్లో అంతర్జాల సేవలపై సుదీర్ఘ ఆంక్షలు విధించడాన్ని తప్పుబట్టారు. ఇది వాక్ స్వాతంత్ర్యాన్ని, భావప్రకటన స్వేచ్ఛను హరించడమే అని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులను వేగంగా పరిష్కరించాలని, ఇలాంటి కేసులను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులే స్వయంగా పర్యవేక్షించాలని జస్టిస్ రమణ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పిచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ సీఎం, స్పీకర్‌లను సంప్రదించకుండా ముందస్తు సెషన్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్డర్ చేస్తే, ఆ ఆర్డర్ని క్యాన్సిల్ చేసి శాసనసభల ఔన్నత్యాన్ని కాపాడారు. మహారాష్ట్ర అసెంబ్లీలో శాసనసభ్యుల మధ్య బేరసారాలు జరగకుండా సభలో వెంటనే బలపరీక్ష జరపాలని ఆదేశించారు. రావి శాస్త్రి తన పుస్తకంలో సూచించిన విధంగా కాలంచెల్లిన చట్టాలను రద్దు చేయాలని తలిచారు. రాజద్రోహంకు సంబంధించిన ఐపీసీ సెక్షన్ 124%ఎూ%ను నిలుపుదల చేశారు.జస్టిస్ రమణ అంతర్జాతీయ న్యాయ సదస్సులకు హాజరై విలువైన పరిశోధన పత్రాలు సమర్పించారు. ప్రతీ చిన్న వివాదాన్ని కోర్టు వరకు తీసుకురాకుండా ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాల (ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్) ద్వారా పరిష్కరించుకుంటే సమయం, ధనం వృధా కావని, తద్వారా కోర్టులపై అదనపు భారం పడకుండా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. న్యాయమూర్తిగా పనిచేయడం అందరు అనుకున్నంత సులభం కాదని, నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుందని, తీర్పు ఇచ్చాక కూడా సరైందా, కాదా? అని బేరీజు వేసుకుంటామని, ఎంతో శారీరక, మానసిక ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. జూనియర్ న్యాయవాదుల కష్టసుఖాలేమిటో ఆయనకు క్షుణ్ణంగా తెలుసు. జస్టిస్ రమణ న్యాయ సేవలను గుర్తించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆయనను గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. మన తెలుగు తేజం న్యాయవ్యవస్థలో ప్రగతికి బీజాలు వేయడం మనందరికీ గర్వకారణం.

# విప్లవ పార్టీలకు ప్రక్షాళన అవసరం

పార్టీలు, సంస్థలు, సంఘాలు అంటేనే నిర్ణయాలు. కార్యక్రమాలు. ఒక చట్రం. ఒక ఉద్దేశం. ఒక ఆచరణ. ఒక గమ్యం. ఒక ప్రణాళిక. అన్నిటినీ సమన్వయ పరిచే నిర్మాణం, నియంత్రణ, పర్యవేక్షణల సమిష్టి బృందం అవసరం. పేరులో ఏముంది , ఆచరణ కావాలి కాని.ఇప్పుడు ఈ చర్చ అవసరం అని భావిస్తున్నాను. కారణం, మానవ సమాజం దీర్ఘ ప్రయాణం చేసింది. ఆదిమ సమాజం నుంచి అత్యాధునిక మని చెప్పబడుతున్న నేటివరకు, ప్రతి రోజూ రేపటి వరకు. వేలాది సంవత్సరాలు నత్త నడక నడిచినా, వందల సంవత్సరాల నుంచి వేగం పెంచు కొని, వడి వడిగా అడుగులు వేస్తూ పరుగులు తీస్తూంది అనిపిస్తున్నది. గత కాలమంత అంటే వందల సంవత్సరాల క్రితం వరకు మనిషి స్వీయ ఆచరణ, అనుభవం, నియంత్రణ అనుసరించి ఫలితాలు పొందుతూ మనుగడ సాగిస్తూ జీవన పోరాటం సాగించాడు. సంక్షిప్తంగా చెప్పుకోవాలంటే రాజ్యాల ఆవిష్కరణ ఆధనికమైన తర్వాత మనిషి జీవిత వద్ధతి క్రమబద్ధీకరించబడింది. రాజ్యం పటిష్ట పాలన మొదలు పెట్టగానే ప్రజలు రాజ్య పాలన లోకి వస్తారు. నియంత్రణ మొదలవుతుంది. నియమాలు రూపొందించబడతాయి. ఐచ్ఛిక జీవితం మృగ్యమవతుంది. రాజ్యం వలయం ఏర్పాటు చేస్తుంది. గీత పరిధిలో జీవితం నియంత్రిచబడుతు%శీ%ది. స్వేచ్ఛకు సంకెళ్ళు పడతాయి. ఆహారం నుంచి బ్రతుకు, హక్కుల వరకు అన్ని రాజ్యం ఇష్ట ప్రకారం ఉంటాయి. వివరణ అవసరం లేకుండా అర్థం చేసుకోవచ్చు. ఇక్కడే సంఘాలు మోసెత్తాయి. మనిషి నిర్బంధిపబడ్డాడు. మనిషి చేసిన ఉత్పత్తి పెట్టుబడిదారుని వశమయ్యింది. ఉత్పత్తిదారుడు, వ్యాపారుడి మధ్య సంఘర్షణ మొదలు. వీరికి పెట్టుబడిదారునికి మధ్య లోతుగా అగాథం. వర్గాలు, వైరుధ్యాలు పెరిగి విప్లవ మోసులు మొలకెత్తాయి. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఆలోచనల నుంచి తిరుగుబాట్లు విప్లవ రూపు దిద్దుకున్నాయి. పెట్టుబడిదారీ అశాస్త్రీయ ఆలోచన స్థానంలో దోపిడి రహిత సమ సమాజ స్థాపన ఆలోచనతో మార్క్స్, ఏంగెల్స్ ల కృషి తో రచనలు మార్క్సిజంగా, శాస్త్రీయ అర్థ శాస్త్రం రచింపబడినది. "ప్రపంచ కార్మికులారా ఏకం కండి. పోయేదేమిలేదు బానిస సంకెళ్ళు తప్ప" నినాదం ప్రపంచ వ్యాప్తంగా మార్మోగింది. దోపిడినుంచి

### సమాజంలోని అవలక్షణాలు విసర్జించాలి

విముక్తి కోసం పని పరిస్థితులు మెరుగు పరుచుకోనే ఉద్యమాలు పెట్టుబడిదారీ దోపిడి నుంచి విముక్తి పొందటానికి విప్లవ మార్గం పట్టాయి. వీటిని సరైన దారిలో నడపటానికి నిర్మాణాలు ఉనికి లోకి వచ్చాయి. కార్మిక సంఘాల ఏర్పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉద్భవించాయి. ఐరోపా దేశాలలో మేధావుల ఆలోచనలు కొత్త పరిణామం చెందాయి. సాంస్కృతిక చైతన్య స్రవంతి కార్మిక వర్గానికి బాసటగా నిలబడింది. కవులు, కళాకారులు కొత్త దారులు ఆలోచన చేశారు. అన్ని మేధో రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. పాత బూజు దులిపి కొత్త సాహిత్యం, కలలు అభ్యుదయం, ప్రగతిశీలమైనాయి. కార్మిక వర్గాలు రాజకీయ నిర్మాణాలుగా పరిణామం చెందాయి. కార్ల్ మార్క్స్ కలలు కన్న కార్మిక వర్గ రాజ్యం, మనిషిని మనిషి దోచుకోని సమ సమాజం, అత్యున్నత విలువలు కలిగిన మహోన్నత మానవుడిని ఈ సమాజం సృష్టించుకుంటుందని ఊహించాము. ఆవిధంగా ఐరోపా నుంచి ఆసియా ఖండంలో అడుగు పెట్టిన విప్లవ భావనలు రష్యా విప్లవం విజయవంతం చూచాము. ఆ తర్వాత రష్యాలోనే మొలకలెత్తిన కమ్యూనిస్టు పార్టీ భారత దేశంలో కాలు మోపింది. ఐరోపాలో వికసించిన సాంస్కృతిక వికాసం, రష్యా విప్లవ విజయం భారత దేశంలో రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులను తెచ్చింది. పురాణ, ప్రబంధ సాహిత్యం పై ఒక పెద్ద బండరాయి వేసింది. మొత్తం వ్యవస్థ మార్పుకు మేధావులు, కవులు, కళాకారులు, సాంస్కృతిక సైన్యంగా మారారు. ఉన్నత చదువులు చదుకున్న మేధావులు కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. సోవియట్ రష్యా విప్లవం విజయవంతంతో భారత దేశంలో కర్షక, కార్మికుల, యువజన, విద్యార్థి సంఘాలు ఉద్భవించి వెల్లివిరిశాయి . మనలను గురించి మాట్లాడుకోవాలి. కార్మిక వర్గ రాజ్యం, సమ సమాజం, దోపిడి రహిత మానవుడిని ఆవిష్కరించాలి. ఉన్నత విలువలు పరిఢవిల్లాలి. అందుకు పార్టీల నాయకులు ఆ ఉన్నత విలువలు ఏమిటో ప్రజలకు వివరించాలి, తాము ఆ విధంగా ప్రవర్తించాలి. అందుకే పార్టీ, నిర్మాణం, ప్రణాళిక, నియమాలు, పర్యవేక్షణ, మొత్తంగా కమ్యూనిస్టు పార్టి. ఈ నిర్మాణం ఎందుకు? ఇక్కడ మాట్లాడుకోవడం అవసరం. ఏ కార్యక్రమం అయినా విజయవంతం కావాలంటే ఒక నిర్మాణం అవసరం. ఆ నిర్మాణంకు ఒక మార్గం అవసరం. ఆ మార్గంలో ప్రయాణం చేయటానికి ఒక నియమం అవసరం. ఈ అన్నిటికీ రూపమే కమ్యూనిస్టు పార్టీ. కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా పార్టీ ప్రణాళిక, పంథా, నియమాలు ఒప్పుకున్న ప్రతి ఒక్కరూ అర్హులు. కమ్యూనిస్టు అంతర్జాతీయ అనుభవాలు ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందినవే. ఏ దేశంలో విప్లవాలు విజయవంతం కావాలన్నా ముఖ్యంగా ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. బాధిత ప్రజలు, కార్మికులు వారి వారి విముక్తి కి వారే పోరాడాలి. అందుకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు మార్గం చూపించేదే. కమ్యూనిస్టు ప్రణాళిక ఆ మార్గానికి అవసరం అయిన సంక్షిప్త రూపం తయారు చేసింది. ఇక కార్యాచరణ ముఖ్యం. రష్యా లో లెనిన్ నాయకత్వంలో, చైనాలో మావో తదితరులు ఆ విప్లవ గమ్యానికి చేర్చారు. రష్యా విప్లవం, చైనా విప్లవ చరిత్ర మనకు అపార సంపద. ప్రజల త్యాగాలు ప్రపంచ చరిత్రలో మిగతా యుద్ధాల త్యాగాలకు భిన్నం. యుద్ధాలు రాజుల రాజ్య కాంక్ష. విప్లవాలు ప్రజలు తమ విముక్తి కోసం చేసిన మహోన్నత పోరాటాలు. ఈ రెండు సందర్భాల్లో కోట్లాది సామాన్య ప్రజలు రాజ్యాల రాజ్య కాంక్షకు, తమ విముక్తి కోసం చేసిన మహోన్నత పోరాటాల్లో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడారు. మహా రక్త పాతం జరిగింది. అయితే ప్రజా విప్లవాల్లో ప్రాణాలు అర్పించిన ప్రజల ఆకాంక్షలకు అచిరకాలంలోనే మన కల్లెదుటనే ద్రోహం జరిగింది. మాటేసిన ప్రపంచ పెట్టుబడిదారీ వర్గం రష్యా, చైనాల్లో కమ్యూనిస్టు పార్టీల పేరుతోనే అధికారం లో దూరి సోషలిస్టు వ్యవస్థలుగా అభివృద్ధి చెందకుండానే పతనం చేశాయి. ఈ మాటేసే ప్రమాదాన్ని రెండు దేశాల నాయకత్వాలు పసిగట్టకపోలేదు. హెచ్చరించారు కూడా. పెట్టుబడిదారీ వర్గం వేల ఏనుగుల బలాన్ని మోహరించి తమ పూర్వ స్థితిని తిరిగి సాధించుకుంటారనేది రెండు దేశాల విప్లవ నాయకులు హెచ్చరించినది రుజువయింది. ఈ పరిణామాలనుంచి మనం నేర్చుకోవాల్సిన విషయం మిక్కిలి లోతైన అంశంగా ఉంటుది. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం ఏర్పాటు, నిర్మాణం లో లొసుగులు, లోపాలు ఎప్పుడూ సరిచేయబడుతూ ఉండటం అవసరం. ముఖ్యంగా పార్టీల్లో కార్మిక వర్గేతర నియమాలు, నిజాయితీ రహిత లక్షణాలను ఎప్పుడూ పసిగట్టాలి. కలుపు మొక్కలను పీకి వేయాలి. అప్రజాస్వామిక, బూరాక్రటిక్ , ఆరిస్టోక్రాటిక్ పద్ధతులకు వ్యతిరేకంగా నిరంతరం అలుపెరగని పోరాటం చేయాలి. ప్రజా వ్యతిరేక, వ్యకిగత అవలక్షణాలను ఐచ్ఛికంగా విడనాడాలి. కార్మిక వర్గ రాజ్యం కోసం ఆరిస్టోక్రాటిక్ జీవితాన్ని త్యజించాలి. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ ప్రారంభం లో వందలాది మేధావులు ఆరిస్టోక్రాటిక్ కుటుంబాలనుచి వచ్చినా, వారు పార్టీ కోసం, ప్రజల కోసం తమతమ ఆస్తులను త్యాగం చేశారు. తమతమ జీవితాలను కార్మిక వర్గానికి దగ్గరగా మసలుకోవటానికి ఆరిస్టోక్రసీ జీవన విధానాలు త్యజించి ప్రజల ఉద్యమాలకు నాయకత్వం వహించారు. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాలు మొదటి తరం చేసిన త్యాగాలు క్రమంగా కనుమరుగు అయ్యాయి. అక్కడక్కడా కంటికి కనిపించే అతి తక్కువ నాయకులు, రెండు, మూడవ తరగతి నాయకులు ఇప్పటికీ తమ తమ ప్రత్యేక ఉనికి కోసం కార్మిక వర్గ జీవితం గడుపుతున్నారు. కార్మిక వర్గం నుంచి వచ్చిన కొద్ది మంది నాయకులు కార్మిక వర్గేతర జీవితాన్ని, కొత్త ఫ్యూడల్, కొత్త కార్పొరేట్ జీవన విధానాలు అలవాటు చేసుకున్నారు. చైనాలో సాంస్కృతిక విప్లవ అవసరం మావో గట్టిగానే చెప్పారు. భారత దేశంలో విప్లవం ఒక కొలిక్కి రాలేదు. కమ్యూనిస్టు పార్టీ శతవార్షిక ఉత్సవాలు మిగిలాయి. ఎన్ని ఉత్సవాలు జరిపినా, అమరుల స్మారక సభలు జరిపినా, పార్టీ లోపల అంతర్గత ప్రజాస్వామిక విమర్శ, ఆత్మ విమర్శ మధనం జరుపవలసిన అవసరం రోజురోజుకూ మరింత అవసరాన్ని ఎత్తి చూపటం నేటి తక్షణావసరం. స్వేచ్ఛగా మాట్లాడండి. స్వేచ్ఛ గా చర్చించండి. స్వేచ్ఛ గా విమర్శించండి. విమర్శ, ఆత్మ విమర్శ లేని చోట పార్టీ నసిస్తుంది. కారకర్తలు మహోన్నత విప్లవ ఆశయం కోసం ఈ పద్ధతులకు ఊపిరిలూదాలి. అంత:ఘర్షణ, ఐక్యంగా ఉండాలని అందరూ కోరుకుంటూ ప్రధమం గా నిర్మాణాలను సరిచేసుకోగలగాలి. పార్టీ ప్రజలను నడిపించేదిగా ఉండాలి. ప్రజలందరి పార్టీగా మారి బోల్షెవిక్ స్పిరిట్ కోల్పోరాదు.

# ప్రమాదకర వాదం 'సర్ తన్ సే జుదా'

మహమ్మద్ ప్రవక్తపై రాజాసింగ్ చేసిన వివాదాస్పద వీడియోతో మహానగరం ఉలిక్కి పడింది. అతనిపై కేసు పెట్టాలంటూ ముస్లిములు భారీ ఎత్తున పోలీసుస్టేషన్‌లకు చేరుకొని నిరసనలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాజాసింగ్‌ని సస్పెండ్ చేసి, నోటీసులు జారీ చేసింది. ఇంతలో కొంతమంది అతివాద ముస్లిములు 'గుస్తాకే రసూల్ కా ఎక్ హి సాజా.. సర్ తన్ సే జుదా' (ప్రవక్త అవమానానికి ఒకటే శిక్ష... -తల మొండెం వేరు చేయడం) అంటూ పాతబస్తీలో హింసాత్మక నిరసనలకు దిగినట్టు, ఎమ్ఐఎమ్ కార్పొరేటర్ ఒకరు 'సర్ తన్ సే జుదా' నినాదాలతో తోటివారిని రెచ్చగొట్టినట్లు మీడియాలో ప్రసారమైంది.గతంలో నుపూర్ శర్మ ప్రవక్తపై ఇటువంటి వ్యాఖ్యలు చేసినప్పుడు కూడా కొంతమంది అతివాద ముస్లిం నాయకులు ఆమె తలమీద కోటి రూపాయల నజరానా ప్రకటిస్తూ ఫత్వా జారి చేశారు. పలు రాష్ట్రాల్లో నుపూర్ శర్మ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తూ పలు చోట్ల 'సర్ తన్ సే జుదా' నినాదాలు చేశారు. పర్యవసానంగా రాజస్థాన్‌లో కన్నయ్య లాల్, ఆ తర్వాత మహారాష్ట్రలో ఉమేష్ కొల్హే హత్యలు యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసాయి. నూపుర్ శర్మ మీద ఉన్న ఫత్వా వల్ల ఆమెను ఇంకా ప్రమాదం వెంటాడుతూనే ఉంది. కొద్ది రోజుల క్రితమే నూపుర్ శర్మను హతమార్చేందుకు భారత్ బయల్దేరబోయిన ఒక ఐసిస్ ఉగ్రవాదిని రష్యాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఇదే 'సర్ తన్ సే జుదా' వాదం ప్రఖ్యాత బుకర్ ప్రైస్ రచయిత సల్మాన్ రిష్డి మీద దాడికి కారణం అయింది. 'ది సతానిక్ వెర్సెస్'ను వ్యతిరేకిస్తూ 1989లో అయతుల్లా ఖొమిని అతని తలపై ఫత్వా జారీ చేస్తే, 30 ఏళ్ళ తర్వాత హాది మతర్ అనే షియా ముస్లిం అతివాది న్యూ యార్క్ నగరంలో దానిని అమలు చేసాడు. సల్మాన్ రిష్డి ఇప్పుడు తన ప్రాణాలతో పోరాటం చేస్తున్నాడు. ఈ 'సర్ తన్ సే జుదా' వాదాన్ని పాకిస్తాన్లోని తెహ్రీక్ ఇ- లబైక్ అనే ఒక ఉగ్రవాద సంస్థ ముహమ్మద్ ప్రవక్తను అవమానించిన వాళ్లపై కఠినంగా అమలు చేస్తుంది. దీన్ని అమలు చేస్తూ ఆత్మాహుతి దాడి చేసుకుని ప్రాణాలను విడిచిన ముస్లిం యువకులను 'ఘాజీ' (ముస్లిం యోధులు)లుగా భావించి వాళ్లకు దర్గాలు నిర్మిస్తారు. 2011లో పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్ గవర్నర్ సల్మాన్ తసీర్ అక్కడి దైవ దూషణ చట్టాలను వ్యతిరేకించినందుకు అతని భద్రతా అధికారే అతన్ని చంపేయడం యావత్ దేశాన్ని విస్మయానికి గురి చేసింది. గత నెలలో ఇదే ఉగ్రవాద సంస్థ నుండి నుపూర్ శర్మను హతమార్చడానికి పాకిస్తాన్ నుండి వచ్చిన రిజ్వాన్ అష్రఫ్ అనే ఉగ్రవాదిని రాజస్థాన్‌లో అదుపులోకి తీసుకున్నారు.ఇలాంటి ప్రమాదకరమైన 'సర్ తన్ సే జుదా' వాదం ఇప్పుడు భారత్‌లో వేగంగా విస్తరించడం,




పోలీసులు చూసి చూడనట్టు ఉండిపోవడం మరిన్ని హింసాత్మక ఘటనలకు, హత్యలకు దారి తీయవచ్చు. భారతదేశం రాజ్యాంగ బద్ధ పాలనను అమలు చేసే ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ రాజ్యాంగం చెప్పిందే పరమోన్నతం. ఎటువంటి మతపరమైన శిక్షా స్మృతులకు తావు లేదు, ఉండకూడదు. ఇటువంటి ప్రజాస్వామ్య దేశంలో చట్టాలను అనుసరించి శిక్షలు పడాలి కానీ, మతపరమైన శిక్షాస్మృతిని అమలు చేయాలంటూ హింసకు పాల్పడడం అరాచకానికి దారి తీస్తుంది.ముస్లిముల మనోభావాలను దెబ్బ తీసే విధంగా రాజా సింగ్ వీడియో రిలీజ్ చేయడం ఎంత తప్పో, కొంతమంది హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా 1200 మంది పోలీసుల బందోబస్తుతో హైదరాబాద్‌లో మునావర్ ఫరూకి కామెడీ షో నిర్వహణకు అనుమతించడం కూడా అంతే తప్పు. సదరు కమెడియన్ షోలు హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నాయని గతంలో కర్ణాటక ప్రభుత్వం కూడా అతని షోలను రద్దు చేసింది. మరి అటువంటి కామెడీ షోలు ఎవరిని ఉద్ధరించడానికి హైదరాబాద్‌లో అనుమతించారు? ఇప్పటికైనా తెలంగాణ పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించి 'సర్ తన్ సే జుదా' నినాదాలు చేసిన మతఛాందసులను అదుపులోకి తీసుకోవాలి. మేధావులు కూడా ఈ వాదాన్ని తీవ్రస్థాయిలో ఖండించాలి. దానిని మొగ్గలోనే చిదిమేసి, భారతదేశం కేవలం రాజ్యాంగానికి లోబడి మాత్రమే పని చేస్తుందన్న ఒక గట్టి సందేశాన్ని అంతర్జాతీయ సమాజానికి ఇవ్వాలి.

## విరాళాలు అందించిన జానంపల్లి అనిరుద్ రెడ్డి



ప్రజా పాలన. నవాబుపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి బాసటగా నిలిచిన జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గారు. ఈరోజు నవాబ్ పేట మండలం దర్పల్లి గ్రామంలోని చాకలి బాలయ్య గారు అకాల మరణం చెందడంతో..జనంపల్లి దుష్యంత్ రెడ్డి గారి దృష్టికి రావడంతోచావు ఖర్చుల నిమిత్తం బాలయ్య కుటుంబానికి 5000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో దర్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులుమచ్చేందర్, వెంకటయ్య,బాలరాజ్,నారాయణ మంగమ్మ,రమేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు



బెల్లంపల్లి ఆగస్టు 26 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో వివిధ పత్రికల్లోను, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని బెల్లంపల్లి ఆర్ డి ఓ కె, శ్యామల దేవికి స్థానిక ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతు ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతు, సొంత ఇల్లు లేని వారు, ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని , చాలీచాలని వేతనాలతో కొంతమంది, అసలే వేతనాలు లేక పనిచేస్తూ మరి కొంతమంది, అద్దె ఇళ్లలో తమ కుటుంబాలతో జీవిస్తూ అనేక అవస్థలు పడుతున్నారని ఆర్ డి ఓ కు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం జర్నలిస్టు లందరికి ఇండ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆర్ డి ఓ శ్యామలాదేవి వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాల కేటాయింపులపై జిల్లా కలెక్టర్ కు సమాచారం అందజేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా, యూట్యూబ్ కు సంబంధించిన పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజీనామా చేసిన వారి నుండే ఎన్నికల ఖర్చులను వసూలు చేయాలి

### ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేసిన కొలిపాక శ్రీనివాస్



బెల్లంపల్లి ఆగస్టు 26 ప్రజా పాలన ప్రతినిధి: స్వంత లాభాలకోసం కావాలని రాజీనామాలు చేస్తూ, తిరిగి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను, ఆ ఎన్నికలకు అయ్యే ఖర్చును వారిని నుండే వసూలు చేసి ఎన్నికలు నిర్వహించాలని, తెలంగాణ పద్మశాలి సొసైటీ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ ఎన్నికల ప్రధాన అధికారికి పంపిన విజ్ఞావన వత్రంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నుంచి ఎన్నికలకు నిర్వహణకు అయ్యే ప్రజాదనాన్ని నామినేషన్ వేసే సమయం లోనే డిపాజిట్ రూపేణా వసూలు చేసి ప్రజా దనము దుర్వినియోగాన్ని అరికట్టాలని అన్నారు. 2023డిసెంబర్ వరకు గల ఎమ్మెల్యే పదవికాలాన్ని తన వ్యకి గత లాభం కోసం, రాజకీయ ప్రాబల్యం కోసం, చేసే రాజీనామాలను ఎన్నికలకమిషనర్ అనుమతించవద్దని, నియోజకవర్గం అభివృద్ధి కోసం అంటూ రాజీనామాలు చేస్తూ, ప్రజలు కష్టపడి కడుతున్న పన్నులతో ఎమ్మెల్యే, ఎంపీలు, జీతాలు పొందుతూ ప్రభుత్వాలను నడిపిస్తుంటే , ఓట్ వేసిన ప్రజలకు మాత్రం ప్రభుత్వపథకాలు లభించకుండా వారి వారి వ్యక్తి గత లాభం కోసం ప్రజలసొమ్ము తో రాజభోగాలు అనుభవిస్తున్నారని అన్నారు. మునుగోడు శాసనసభ నియోజకవర్గం నకు ఆయ్యే ఖర్చు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నుంచి వసూల్ చేసి ఎన్నిక జరపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జానంపల్లి బ్రదర్స్ ధన్యవాదాలు



నవాబుపేట, ప్రజాపాలన ప్రతినిధి:నన్ను నమ్మి నాకు జడ్చర్ల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ గా అవకాశం కల్పించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా అన్నగారికి,జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జనంపల్లి అనిరుధ్ డీసీసీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి .జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్ అన్న కు,అసెంబ్లీ అధ్యక్షులు వంశీ అన్న కు ప్రత్యేక ధన్యవాదాలు కొల్లూరు గ్రామంలో జిల్లా అధ్యక్షులు,ఏఐసీసీ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ దారా భాస్కర్ సమక్షంలో నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు

# స్వాతి హైస్కూల్లో ఘనంగా మదర్ థెరిస్సా జయంతి ఉత్సవాలు



శేరిలింగంపల్లి -ప్రజా పాలన / ఆగస్ట్ 26 :స్వాతి హైస్కూల్లో భారతరత్న నోబుల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిస్సా జయంతి ఉత్సవాన్ని శుక్రవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో రాగం మల్లికార్జున యాదవ్ సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా చిత్రపటానికి పుష్పాంజలితో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర ఆచార్యులు రాందాస్ విచ్చేసిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి, సమాజ సేవలో చురుకుగా పాల్గొంటున్నటు వంటి, గచ్చిబౌలి సత్యసాయి సేవా సంస్థ సభ్యులు సి.శశికిరణ్, ఎం. దీప్తి గారు, కుమారి చందన, గ్రేస్ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకుడు శ్రీనివాస్, అమ్మానాన్న వృద్ధాశ్రమం నిర్వాహకురాలు శ్రీదేవిలకు సేవారత్న అవార్డ్స్ అందజేస్తు, వేద మంత్ర ఆశీర్వాదాల మధ్య సాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం మరో ముఖ్య అతిథి విచ్చేసిన రాందాస్ మాట్లాడుతూ యుగోస్లేవియా దేశంలో పుట్టి, భారత దేశానికి ఉపాధ్యాయురాలిగా వచ్చిన మదర్ థెరిస్సా సామాజిక సేవల ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపును పొంది అందరికీ అమ్మ అయిందని తెలిపారు. కోల్ కత్తా మురికివాడలోని అభాగ్యుల జీవితాలలో వెలుగును నింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరీసా అని, తోటి వారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి, కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీ సాయం అందించిన గొప్ప మాతృమూర్తి అని అన్నారు. మదర్ థెరిసా సేవా తత్పరతను తన తండ్రి ద్వారా పునికిపుచ్చుకున్నారని అన్నారు. కలకత్తాలోని మురికివాడల్లో దయనీయ పరిస్థితిని చూసి చలించిపోయి, ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి, మానవ సేవకు శ్రీకారం చుట్టారని అన్నారు. అనాధ పిల్లల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి, వారి పోషణకు తగిన నిధులు లేకపోవడంతో కోల్కత్తా నగరంలో జోలె పట్టి, అనాధ పిల్లల కడుపు నింపారన్నారు. ఆమె సేవా నిరతిని గుర్తించిన కొందరు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఆర్థిక సాయం అందించి, ఆమెకు బాసటగా నిలిచారని తెలిపారు. దీనితో 1950లో మిషనరీస్ ఆఫ్ చారిటీని స్థాపించి, ఈ సంస్థ ద్వారా దాదాపు 45 ఏళ్లలో ఎందరో అభాగ్యులు, పేదలు రోగులకు సేవలు అందించారని, అనేక అనాధ శరణాలయాలు, ధర్మశాలలు, హెచ్ఐవి, కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి, తన సేవల ద్వారా స్వాంతన చేకూర్చారని తెలిపారు. మదర్ థెరిసాకు 1951లో భారత పౌరసత్వం లభించిందని, లక్షలాదిమంది ప్రజలు ప్రముఖ వ్యక్తులు ప్రభుత్వాలు అనేక సంస్థలు ఆమెను కీర్తించినప్పటికీ, విమర్శలను కూడా ఎదుర్కొని, వాటికి తన సేవ ద్వారా సమాధానం చెప్పినటువంటి మహోన్నత వ్యక్తి మదర్ థెరీసా అని అన్నారు. 1952లో కోల్కత్తాలో హెూం ఫర్ ది డైంగ్ ని స్థాపించి, భారత ప్రభుత్వ సహాయ సహకారాలతో పాడుబడిన దేవాలయాలన్నీ ప్రజల ధర్మశాలలుగా మార్చి, వాటికి కాళీఘాట్ పరిశుద్ధ హృదయ నిలయం, నిర్మల హృదయాలయాలుగా నామకరణం చేసి, ఈ నిలయాలకు వచ్చే జీవితం చరమాంకదశలో ఉన్నవారికి, అనాథలకు, అభాగ్యులను చేరదీసి వారికి సేవలందించి వైద్య సహాయాన్ని అందించారని తెలిపారు. వారి నమ్మకాలు, మతాచారాల ప్రకారం వారి ఖర్మకాండలను జరిపించి, గౌరవంగా చనిపోయే అవకాశాన్ని కల్పించిన మహోన్నతురాలని అన్నారు. ఆమె సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1962లో పద్మశ్రీ, జవహర్ లాల్ నెహ్రూ అవార్డులవంటి అనేక అవార్డులతో సత్కరించారని, మదర్ థెరిసా తన సేవలను భారతదేశ వ్యాప్తంగాను, ఇతర దేశాలకు విస్తరించారన్నారు. సుమారు 123 దేశాలలో 610 కేంద్రాల ద్వారా తన సేవలను అందించారని, ఆమె సేవలను గుర్తించి 1979లో నోబుల్ శాంతి బహుమతికి ఎంపిక చేశారని, 1980లో భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించిందని తెలిపారు. నేటి యువతీ యువకులు ఆమె యొక్క సేవా తత్పరతను ఆదర్శంగా తీసుకొని, వృద్ధులకు, సమాజంలో అభాగ్యులకు, నిరుపేదలకు, సేవలను అందించాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు మానవసేవే మాధవసేవగా భావించే, సేవా తత్పరతను అలవాటు చేయాలని కోరారు. ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అని భావించి, ఎంతోమందికి ఆదర్శంగా నిల్చిన స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లికార్జున యాదవ్, స్వాతి స్కూల్ కరస్పాండెంట్ ఫణి కుమార్, సత్యసాయి సేవా సమితి సభ్యులు డా.బి.సి. రామన్న, డి.వి.కె రావు, కొత్తపల్లి కోటేశ్వరరావు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణు ప్రసాద్, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, శివరామకృష్ణ, ఉమా చంద్రశేఖర్, శ్రీదేవి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏక కేంద్ర ప్రభుత్వంగా పనిచేయాలనుకుంటున్న బీజేపీ విధానాలను అడ్డుకుంటాం: ఓ యు జె ఏ సి, టి ఎస్ జె ఏ సి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): కేంద్ర ప్రభుత్వం -రాజ్యాంగ సంస్థల దుర్వినియోగం అనే అంశంపై ఉస్మానియా విద్యార్థి జెఎసి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో టీ ఎస్ జేఏసీ చైర్మెన్ మాందాల భాస్కర్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్ క?బ్ వేదికగా జరిగిన సమావేశంలో విద్యార్థి జేఏసీ వ్యవస్థాపకులు అశోక్ యాదవ్ స్వాగతోపన్యాసం చేస్తూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ. మొదలుకొని ఇంటెలిజెన్స్ బ్యూరో,నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ, రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్,ఈడీ ,సీబీఐ .మొదలుకొని భారత ఎన్నికల కమిషన్ భారత రాజ్యాంగ వ్యవస్థను అడ్డం పెట్టుకుని న్యాయవ్యవస్థను ఏ విధంగా దుర్వినియోగం చేస్తోంది అనే అంశంపై రాష్ట్రంలో మరియు దేశంలో వివిధ రాజకీయ పార్టీల పై ఏ విధంగా తమ యొక్క అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రాజకీయ పార్టీలను రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ రాజకీయ పార్టీల నాయకులను వేధిస్తునదో రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చడం కోసం తమ అధికారాన్ని ఏవిధంగా అడ్డంపెట్టుకుంటున్నారో దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఏ విధంగా నిర్వీర్యం చేస్తున్నారో వివరించడం జరిగిందన్నారు. సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ %జీఎ% చలపతిరావు,సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు %చీ% బాల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా?మల్లు రవి , నరేష్ జాదవ్ , వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యులు జాతీయ బిసి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ,ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సెర్చ్ కమిటీ మెంబర్ ఇందిరాశోభన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ గఫూర్ , ప్రజాసంఘాల నాయకులు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య మాల ,బీసీ జనసభ వ్యవస్థాపక అధ్యక్షులు రాజారాం యాదవ్ ,వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నరేష్ ప్రజాపతి , ప్రజా సంఘాల జేఏసీ కంటే సాయన , యువజన సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు పీడీఎస్యూ జూపాక శ్రీనివాస్ , గిరిజన విద్యార్థి సంఘం రవీంద్రనాయక్ , విద్యార్థి జెఏసి అధ్యక్షులు ఎల్చల దత్తాత్రేయ , ఆంధ్రప్రదేశ్ ప్రజాసంఘాల జెఎసి చైర్మెన్ జెటి రామారావు ,తెలంగాణ విద్యార్థి సమాఖ్య(%ఎూ%) పూదరి హరిష్ గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఏ మాత్రం అవినీతికి తావివ్వవని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చడానికి మనిష్ సిసొడియా పైకి ఏవిధంగా ఈడీ సీబీఐలను ఉసిగొల్పిందన్నారు. దానితో పాటుగా భారతదేశ చరిత్రలో రాజదానిగా పనిచేసిన (పాటలిపుత్రం)పాట్నా బిహార్లో ఏర్పడిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూల్చడానికి ఏవిధంగా తమ చేతుల్లో ఉన్నటువంటి ఈడీ సీబీఐలను ఉపయోగించుకుంటుందన్నారు. దాన్ని అడ్డుకోడానికి గాను క్రియాశీల పోరాటాలు చేయాల్సిన అవసరముందని జెపిసి రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయ పడిందని తెలిపారు.ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కూడా ప్రైవేటు పరం చేస్తూ దేశంలో రిజర్వేషన్ల వ్యవస్థను మొత్తం కూడా ఎత్తివేయడానికి కుట్ర పన్నుతున్నట్టు వంటి బీజేపీ విధానాలను రౌండ్టేబుల్ సమావేశం తీవ్రంగా ఖండించిందన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జెఎసి నాయకులు ఎర్రబెల్లి జగన్ బాను నాయక్ విద్యార్థి జెఎసి నాయకులు చిరంజీవి బెస్త, రాజశేఖర్ గౌడ్,సురేశ్ నాయక్, జితేంద్ర పటేల్,ఉపేందర్,జగన్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు యువజన సంఘాల నాయకులు హాజరయ్యారు.

# టిఆర్ఎస్ కి బిజెపి భయం పట్టుకుంది.!?



కరీంనగర్ ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన బిజెపి ని చూసి అధికార టీఆర్ఎస్ భయపడుతుందని,అందుకే ప్రజా సంగ్రామ యాత్ర,జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యే ముగింపు సభకు ఆటంకాలు అడ్డంకులు కల్పించడానికి ప్రయత్నం చేస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఆరోపించారు. శుక్రవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ కుట్రలను, దిక్కుమాలిన రాజకీయాలను తిప్పి కొట్టడానికి, బిజెపికి మద్దతు, బాసటగా నిలవడానికి నడుం బిగించి యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కుటుంబ పాలన నుండి కాపాడుకోవడానికి, నిరంకుశ కెసిఆర్ ప్రభుత్వ తరిమి కొట్టడానికి,తెలంగాణలోధర్మాన్ని న్యాయాన్ని బతికించడానికి బిజెపి కార్యకర్తలు, అభిమానులు ,శ్రేయోభిలాషులు, అన్ని వర్గాల ప్రజలు 27న శుక్రవారం హనుమకొండలో తలపెట్టిన సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ చేతిలో బందీ అయి,ఎనిమిదేళ్లుగా తీవ్ర అన్యాయానికి నష్టానికి గురైందని, అందుకే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కెసిఆర్ ప్రభుత్వం పై పోరాడుతున్నారని, ప్రజాస్వామ్య తెలంగాణ కోసం , రాష్ట్ర ప్రజల గోడును తెలుసుకోవడానికి , ప్రజలందరికీ తగిన భరోసా కల్పించడానికి ప్రజా సంగ్రమయాత్ర చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర , ముగింపు సభకు జరగకూడదనే ఉద్దేశంతో అధికార టిఆర్ఎస్ పార్టీ అనేక అవరోధాలు , ఆటంకాలు సృష్టించడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు . ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకోవాలనుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి కోర్టులో చెంపపెట్టు లాంటి తీర్పు వచ్చిందని, తిరిగి బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర దిగ్విజయంగా ఆరంభమైందన్నారు. అలాగే హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్యఅతిథిగా హాజరవుతున్న మహాసభకు ఆటంకాలు సృష్టించాలని కెసిఆర్ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తున్న, ధర్మం గెలుస్తుందని ,సభ అనుకున్న సమయానికి యధావిధిగా కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం వచ్చేలా సభకు బిజెపి కార్యకర్తలు, పార్టీ అభిమానులు ,శ్రేయోభిలాషులు , అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి , మద్దతు, బాసటగా నిలిచి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిరంకుశ, అవినీతి కుటుంబ పాలనపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ సమర శంఖం పూరించడంతో టిఆర్ఎస్ తట్టుకోలేక, భయపడి పోతుందని ,అందుకే బిజెపి లక్ష్యంగా వనికిమాలిన రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఆదాయ వనరుగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో అప్పుల రాష్ట్రంగా మార్చిందని, అన్ని వర్గాల ప్రజలకు, ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. లిక్కర్ స్కాం ఆరోపణలు , మత పరమైన అంశాలను , కుట్రలను పక్కదారి పట్టించడానికి, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి , కుటుంబాన్ని రక్షించుకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పడరాని పాట్లు పడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ప్రజా వ్యతిరేక టీఆర్ఎస్ ను ఎదుర్కోవడానికి బిజెపి చేస్తున్న ధర్మ పోరాటంలో, టిఆర్ఎస్ ప్రభుత్వ పునాదులు కదిలించడానికి తెలంగాణ సమాజంలోని ప్రతి ఒక్కరు నడుం బిగించాల్సిన అవసరం, సమయం ఆసన్నమైందన్నారు. అందులో భాగంగానే జరుగుతున్న హనుమకొండ మహాసభకు బిజెపి కార్యకర్తలు , అభిమానులు శ్రేయోభిలాషులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

**కార్పొరేటర్ చేతన హరీష్**



మేడిపల్లి, ఆగస్టు26 (ప్రజా పాలన ప్రతినిధి): హబ్సిగూడ డివిజన్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పేర్కొన్నారు. డివిజన్ను గ్రీన్ బెల్ట్ గా ఆధునీకరించడానికి యబిడి డైరెక్టర్ శ్రీనివాస్ రావుతో కలిసి కార్పొరేటర్ డివిజన్లో పర్యటించారు. రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణలో బాగంగా మొక్కల పెంపకం,గ్రీన్ హిల్స్ కాలనీలో గ్రీన్ బెల్ట్ ఆధునీకరణ, రామంతాపూర్ టీవి స్టూడియో దగ్గర మొక్కల పెంపకం గురించి డివిజన్లో పర్యటించారు. కార్పొరేటర్ డివిజన్లో మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుబిడి నర్సింహ్మా, నర్సింగ్ రావు, టిపియస్ మౌనిక, డియి నాగమణి, ఎయి కీర్తి శ్రీ,బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, హేమంత్ మూలే,స్థానికులు సిజే రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26( ప్రజాపాలన ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన నేమురి నవీన్ కుమార్ తండ్రి చిన్న నర్సయ్య వయస్సు30 ముదిరాజ్ కులానికి చెందిన వాడు అప్పులు చేసి గల్ఫ్ వెళ్లి పని సరిగ్గ దొరకక తిరిగి వచ్చాడు. ఇక్కడ కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు చేసిన అప్పులు తీర్చలేక కుటుంబ పోషణకు డబ్బులు సరిపోక మానసిక వేదనతో ఎవరు లేని సమయంలో గురువారం రోజున ఇంటి లో షెడ్డుకి చీరతో ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడికి బార్య నాలుగు సంవత్సరాల వయస్సు గల పాప మరియు ప్రస్తుతము భార్య ఎనిమిది నెలల గర్భవతి గా ఉంది కేసు నామోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు ఎస్ఐ ఉమా సాగర్ తెలిపారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేదు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు: ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, ఆగస్టు26 (ప్రజాపాలన ప్రతినిధి) :గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్ల, చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అధ్యక్షతన గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్ల, చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈనెల 31వ తేదీ నుంచి జరిగే ఉత్సవాల నిర్వహణకు భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా శాఖల అధికారులకు సూచించారు. విద్యుత్, తాగునీటి సదుపాయం పరిసరాల పరిశుభ్రత, పోలీస్ శాఖ వారి అనుమతి, రహదారులలో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చూడాలని , ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకటరావు, ఉప్పల్ ఈఈ నాగేందర్, జలమండలి మేనేజర్ జాన్ షరీఫ్, ఉప్పల్ సిఐ గోవిందరెడ్డి, ట్రాఫిక్ సిఐ పార్థసారథి, విద్యుత్ శాఖ ఏ డి ఈ బాలకృష్ణ, ఏ ఏం సి కుమార్, ఎస్ డబ్ల్యూ డి ఈ చందన,శానిటేషన్ సూపర్వైజర్ సుదర్శన్, ఎలక్ట్రికల్ ఏఈలు ,జిహెచ్ఎంసి ఎఇలు, విద్యుత్ అధికారులు హార్టికల్చర్ అధికారులు, వినాయక మండపాల ఏర్పాట్ల నిర్వాహకులు, టిఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బన్నల ప్రవీణ్ ముదిరాజ్, గరిక సుధాకర్, పల్లె నర్సింగరావు కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంట రుణాలు పంపిణీ



మధిర రూరల్ ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో సిద్ధినేనిగూడెం సొసైటీ ద్వారా నూతన సభ్యులైన రైతులకు పంట రుణాలు పంపిణీ చేసినట్లు సిద్ధినేనిగూడెం పిఎసిఎస్ సంఘం అధ్యక్షులు కటికల సీతారాంరెడ్డి మోటమర్రి సంఘ అధ్యక్షుడు పుల్లారావు మధిర డిసిసిబి మేనేజర్ రవి సూపర్వైజర్ శివరామకృష్ణ పాల్గొన్నారు సిద్ధినేనిగూడెం సంఘ పరిధిలో 16 మంది నూతన సభ్యులకు 15 లక్షల 50 వేలు మోటమర్రి సంగ పరిధిలో నూతన సభ్యులకు 43 మందికి 22 లక్షలు పంపిణీ చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో సీఈఓ కృష్ణారెడ్డి మోటమర్రి సీఈఓ బ్యాంక్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## విఆర్ఏ లు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం



మంచిర్యాల టౌన్, ఆగష్టు 26, ప్రజాపాలన: విఆర్ఏ లు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలిపారు శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమీపంలో వీఆర్ఏల దీక్షా శిబిరాన్ని సందర్శించిన కాంగ్రెస్ శ్రేణులు వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలను పరిష్కరించడంలో మొండి గా వ్యవహరించడం తగదని హితవు పలికారు. వీఆర్ఏలు నెల రోజులకు పైగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసిసి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చిట్ల సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పూదరి తిరుపతి ,పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మజీద్, మున్సిపల్ కౌన్సిలర్ కౌన్సిలర్, ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు రామగిరి బానేశ్,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత,పట్టణ అధ్యక్షురాలు గజ్జెల హేమలత,వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్ట లావణ్య,సింగిల్ విండో డైరెక్టర్ తూముల వెంకటేష్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేర్ పవన్ ,పట్టణ ఉపాధ్యక్షుడు జోగుల సదానందం, గట్టు స్వామి, పెంట రమేష్,తాజ్, షకీల్, తిరుపతి, రమేష్, అంజద్, శ్రీను, మాజీ కౌన్సిలర్ పూదరి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకుడు కొండ చంద్రశేఖర్, ఆత్రం శంకర్, దాదు, మల్లికార్జున్, ప్రకాశ్, వేముల రమేష్, ఖదీర్,పర్వేజ్,అర్కాల హేమలత, అరిగెల పద్మ,లలిత,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్**



మంచిర్యాల టౌన్, ఆగష్టు 26, ప్రజాపాలన: బిజెపి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని శుక్రవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ బండి సంజయ్ మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా శనివారం వరంగల్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ రానున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న బిజెపి కార్యకర్తలు, బూత్ స్థాయి నుండి తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం బిజెపి పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక ప్రజల్లో బిజెపి పార్టీకి వస్తున్న ఆదరణను జీరించుకొలేక బహిరంగ సభను విఫలం చెయ్యడం కోసం సభకు అనుమతిని రద్దు చేయడం శోచనీయం అని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన బిజెపి కార్యకర్తలు సభకు వెళ్ళి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పొనుగోటు రంగ రావు, పెద్దపెల్లి పురుషోత్తం, పానుగంటి మధు, మాసూ రజిని, పైడిమల్ల నర్సింగ్, జోగుల శ్రీదేవి, బోద్దున మల్లేష్, గాజుల ప్రభాకర్, రాజమౌలి, తోట తిరుపతి, గంగన్న, బల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరిన నళిని రెడ్డి



మేడిపల్లి, ఆగస్టు26 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన హబ్సిగూడ డివిజన్ కు చెందిన నళిని రెడ్డి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి సమక్షంలో హబ్సిగూడ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బి.వీ. చారి ఆధ్వర్యంలో నళిని రెడ్డి మరియు కొంతమంది మహిళలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, మేకల ముత్యం రెడ్డి,కంచర్ల సోమిరెడ్డి, లక్ష్మీనారాయణ, రవి నాయక్, లింగ నాయక్ ,దాసరి కర్ణ, మహిళలు అనిత రెడ్డి ,భాగ్యలక్ష్మి , ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, వాణి ,నిర్మల, ప్రభావతి, నజ్రిన్, అనిత ,ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా ఆర్థికసాయం పంపిణీ..: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర ఆగస్టు 26 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు టిఆర్ఎస్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాజకీయాలకతీతంగా పేద ప్రజలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం మధిర మండలానికి చెందిన పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే సంబంధిత పేదలకు మంజూరైన నాలుగు లక్షల 46 వేల రూపాయల విలువైన 11 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని ఒకవైపు అభివృద్ధి పథంలో నడిపిస్తూ, మరోవైపు పార్టీకి పట్టుగొమ్మలుగా ఉండి నిరంతరం సైనికుల్లా పని చేస్తున్నవారికి అండగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మధిరను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వివిధ జబ్బులతో ఆస్పత్రిలో చేరి మెరుగైన వైద్యం చేయించుకునేందుకు అప్పుచేసి వైద్యం చేసుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా కల్పించిందన్నారు. నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు ఎంపిపి మెండెం లలిత మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరావు, వై.వి అప్పారావు, జెవి రెడ్డి ఎర్రగుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో సమీక్షా సమావేశం..

**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత**



జగిత్యాల, ఆగస్టు, 26 ( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అధ్యక్షతన జిల్లా లోని సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశం లో డి.ఆర్.డి.ఓ. శ్రీ ఎస్.వినోద్ మరియు ఇంచార్జ్ డి.పి.ఓ. శ్రీ పి.నరేష్ లు హాజరైనారు. తెలంగాణ రాష్ట్రము లో ప్రతిష్టాకరంగా చేపట్టిన తెలంగాణాకు హరితాహారం కార్యక్రమములో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో ఇంటిటా ప్లాంటేషన్, ఎవెన్యు ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ మరియు మల్టీ లేయర్ ప్లాంటేషన్ నందు ఎలాంటి గ్యాపులు లేకుండా రాగల 10,15 రోజులలో పూర్తి స్థాయిలో ప్లాంటేషన్ చేపట్టాలని ఆదేశించినారు. ప్రభుత్వం ద్వారా మంజూరీ చేయ బడు చున్న అభివృద్ధి పనుల మరియు సంక్షేమ పథకము లను అర్హత గల వారికి అమలు చేయాలని సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశం లో చైర్ పర్సన్ మాట్లాడుచూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది పేదవారికి వివిధ కేటగిరిల క్రింద ఆసరా పింఛనులు ఆగస్టు, 2022 మాసము నుండి నూతనముగా మంజూరిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పేద ప్రజల పట్ల మాట్లాడుచూ ముఖ్యమంత్రి కి గల దాతృత్వాన్ని జిల్లా ప్రజా పరిషత్ తరపున జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ధన్యవాదములు తెలియ జేసినారు.

## ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను నియమించాలని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా



మధిర రూరల్ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధిరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాలతో యువ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యాపకులు నియమించాలి తెలంగాణ సిఎల్పి నేత మల్లు బట్టి విక్రమార్క సూచన మేరకు ఖమ్మం శాంతినగర్ ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట చేపట్టిన నిరసన ధర్నాలో ప్రభుత్వం వెంటనే తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న దాదాపు 1650 అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని మరియు పెండింగ్లో ఉన్న ఒప్పంద అధ్యాపకుల జీతభత్యాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో చేసినటువంటి నిరసన ధర్నాలో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి అలాగే మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దేవరకొండ రాజీవ్ గాంధీ బిక్షాల అన్వేష్ మాగంటి జంపయ్య దారేల్లి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## అమ్మ హోం సిక్



**బిఎస్. రాములు**
సామాజిక వేత్త
బిసి కమీషన్ మాజీ ఛైర్మన్

ఆరోజు కరీంనగర్‌కు వెళ్లాను. నేను లేని సమయం చూసింది. జగిత్యాల నుండి నేను అమ్మదగ్గరనుండి తెచ్చుకున్న రెండు ఇత్తడి బగోనాలను ఇవి నావి అని శ్యామలతో చెప్పింది. ఇవి నేను తీసుకపోత అంది.

"మంచిది అత్తా!" అంది శ్యామల.

ఆ గిన్నెలను తన సంచిలో వేసుకుంది.

ఎప్పుడో అదను చూసి ఎదురింటి బుచ్చయ్యగారికి ఇచ్చింది.

"కొడుకు ఇంటికి పోతానంటే పైసలు ఇస్తలేడు. ఈ గిన్నెలు ఉంచుకొని నాకు కొన్ని పైసలివ్వుండ్రి. నేను మల్ల వచ్చినప్పుడు పైసలిస్త"

"ఏందమ్మా! కొడుకు గంత మంచిగ చూసుకుంటుండు. ఎందుకు ఇంటికి పోవుడు?" అంటూ సుశీల ఉండమని కోరింది. ఎంతకూ వినకపోవడంతో కొన్ని పైసలు ఇచ్చాడు బుచ్చన్న.

నేను కరీంనగర్‌నుండి వచ్చేసరికి ఇంట్లో అమ్మ లేదు. పాణి ఏడుస్తున్నాడు. శ్యామల ఫిర్యాదు చేసింది.

పాణి నాని నాని అంటూ ఏడుస్తుంటే ఎత్తుకుని సముదాయించాను.

ఉదయం మేడిశెట్టి సుశీల జరిగిన విషయం చెప్పి ఇత్తడి గిన్నెలు తెచ్చి ఇచ్చింది.

సంక్రాంతి సెలవులకు అందరం జగిత్యాలకు వెళ్లాము. మాటల సందర్భంలో ఓ విషయం తెలిసింది. అమ్మ ఇరుగు పొరుగు అందరితో నన్ను పంచి పెట్టిందట.

"కొడుకు మంచిగ తింటున్నడు. రోజూ అప్పాలు చేసుకుంటున్నరు, మాంసం, కోడిగుడ్లు, చేపలు తెచ్చుకొని తింటున్నరు. టిఫిన్లు చేసుకుంటున్నరు. నాకు నెలకు ఇచ్చే పైసలు పెంచుమంటే పెంచుతలేడు" అని చెప్పిందట.

నాకు ఆ మాటలు వింటుంటే చాలా బాధ కలిగింది.

అమ్మ చాలా కష్టపడ్డది. కాస్త మంచిగ అరుసుకోవాలె అని చేసిపెడ్తే అమ్మ వేరేతీరుగ అర్థం చేసుకుంది. అదేమాట అమ్మకు చెప్పిన.

అమ్మకు నమ్మబుద్ధి కాలేదు.

అప్పుడు అనిపించింది. ఎవరైనా ఇంటికి వస్తే స్పెషల్ వంటలు చేపిస్తే మనం రోజూ ఇట్లనే తింటాం అని అపార్థం చేసుకుంటారు. జాగ్రత్తగా ఉండాలి అని అనిపించింది. ఎవరు వచ్చినా, ఎవరికి స్పెషల్ చేయించి పెట్టినా, మీరు వచ్చిన సందర్భంగా ఈ స్పెషల్స్ మేము కూడా తినే అవకాశం వచ్చింది అని చెప్పాలని నిర్ణయించుకున్నాను.

అప్పటినుంచి అమ్మ ఎంత అడిగితే అంత ఇస్తూ వచ్చిన.

సంక్రాంతి తర్వాత ఎలుగందులకు చేరేసరికి హోం సిక్‌తో మరో ముగ్గురు విద్యార్థులు ఇంటికి వెళ్లిపోయినట్టు తెలిసింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవం చక్కగా జరుపుకున్నాము. విద్యార్థులకు స్వీట్లు పంచడంతో పాటు, ఇంటి యజమానికి కూడా స్వీట్లు పంచాము. ఆ రోజు స్కూలు కార్యక్రమాలు జరుగుతుంటే, ఆటల పోటీలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులతో వెళ్లి అందరం కలిసి చూశాము.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

## పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పూజలు



జగిత్యాల, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని పురాణిపేట శ్రీ లోకమాత పోచమ్మ దేవాలయంలో 60 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, ఆలయ కమిటి సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శుక్రవారం సందర్భంగా పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రజా సమస్యల కొరకు అహర్నిశలు కృషి చేసిన నాయకుడు సిద్ధి వెంకటేశ్వర్లు



బోనకల్, ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి: సిపిఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి,వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేదల అభ్యున్నత కోసం అహర్నిశలు కృషి చేసిన సిద్ధి వెంకటేశ్వర్లు చిరస్మరణీయుడని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. మండలంలోని రాయనపేట తూం ప్రకాష్ భవన్ లో సిద్ధి వెంకటేశ్వర్లు సంస్మరణ సభను శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కష్టకాలంలో జిల్లాలో అనేక ప్రజా ఉ ద్యమాలకు నాయకత్వం వహించి చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ చార్జీల పెంపుకు ప్రజా ఉద్యమాలు నిర్మించిన ఘనత ఆయనదన్నారు. ఉమ్మడి జిల్లాలో భూపోరాటాల ఉద్యమానికి పుట్టకోట, కొత్తగూడెం, పాల్వంచ ఏరియాలో భూపోరాటాలు, దుమ్ముగూడెం ప్రాజెక్టు నుంచి ఖమ్మం మున్నేరును కలపాలని తదితర ప్రజాఉద్యమాలు నిర్మించి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేశారన్నారు. ప్రజా, కార్మిక, కర్షక ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లి సిద్ధి వెంకటేశ్వర్లు ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ సంస్కరణ సభలో సిపిఐ నాయకులు తూము రోషన్ కుమార్, వల్లబోయిన వీరభద్రం, బొమ్మినేని కొండలరావు, ఏలూరు పూర్ణచందు, తోటపల్లి ఆనందరావు ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రఘునాథ్ యాదవ్



శేరిలింగంపల్లి -ప్రజాపాలన/ఆగస్ట్ 26 : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివిధ కార్యక్రమాల్లో కొండాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి రఘునాథ్ యాదవ్ పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ, ఈ నెల 31న ప్రారంభం కానున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించి డివిజన్లోని పలు గణేష్ ఉత్సవ కమిటీలతో సమావేశాలు నిర్వహించారు.

డివిజన్ కమిటీ కన్వీనర్ గా రక్తపు సందీప్ గౌడ్

కొండాపూర్ లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ శుక్రవారం డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్ అధ్యక్షతన డివిజన్ కమిటీ కన్వీనర్ గా రక్తపు సందీప్ గౌడ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా కాంటెస్టెడ్ కార్పొరేటర్ బిజేవైఎం రాష్ట్ర కోశాధికారి రఘునాథ్ యాదవ్, హిందూ ధర్మ ప్రచారక్ బాలాజీ కాలనీ ముఖ్యనాయకులు బల్లు యాదవ్, కొండాపూర్ లోని వివిధ మండపాలా కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ అన్ని గణేష్ మండపలా వద్ద ఎలాంటి వివాదాస్పద కార్య కలాపాలకు తవియ్యకుండా, పూర్తి భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. మండపాలా వద్దా ఏటువంటి సమస్యలు ఉన్నా కమిటీ కన్వీనర్ దృష్టికి తీసుకురావాలని, వారు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారని తెలిపారు. తదనంతరం కమిటీకి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## క్యుఐఎస్ఎస్ఏ రెస్టారెంట్ ను ప్రారంభం

కొండాపూర్, ప్రజాపాలన ప్రతినిధి: మాదాపూర్ అయ్యప్ప సొసైటీ లోని క్యుఐఎస్ఎస్ఏ రెస్టారెంట్ ను కొండాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి రఘునాథ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం నిర్వాహకులు ఎం.మహేష్ యాదవ్, ఆర్ రాఘన్ రెడ్డీ లకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అరుణ్ యాదవ్ శ్రీకాంత్ ఉదయ్ లు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి: ఎస్సై తేజావత్ కవిత



బోనకల్, ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి : మండలంలోని ప్రజలు వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై తేజావత్ కవిత మండల ప్రజలను కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పందిళ్ళు, మండపాలు ఏర్పాటు కోసం పోలీస్ స్టేషన్ లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈనెల 31 న వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండల పరిధిలో అన్ని గ్రామాల ప్రజలు గణేష్ విగ్రహాల ఏర్పాటు చేసేవారు కమిటీ సభ్యులుగా ఏర్పడి స్థానిక పోలీస్ స్టేషన్ లో అనుమతులు పొందాలని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విగ్రహా ఏర్పాటు దారులు, అధికారులు నిర్దేశించిన నిబంధనల మేరకు నడుచుకొని వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఆమె సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే మండపాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహ ప్రతిష్ట నాటినుండి ఎన్ని రోజుల పాటు పూజలు జరుపుతున్నారో, నిమజ్జన కార్యక్రమం ఎప్పుడు. ఎక్కడ నిర్వహిస్తారో వాటికి సంబంధించిన అన్ని అంశాలు పోలీసు వారికి తెలపాలన్నారు.మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల ప్రజలు పోలీస్ వారికి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విగ్రహాలు ఏర్పాటు చేస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు



నవాబుపేట, ప్రజాపాలన ప్రతినిధి: మదర్ థెరిస్సా జన్మదిన సందర్భంగా న్యూ లైఫ్ థీలజికల్ యూనివర్సిటీ కాలిఫోర్నియా రవీంద్ర భారతి ఆడిటోరియంలో మదర్ తెరిసా గోల్డ్ మెడల్ అవార్డు ప్రధాన ఉత్సవం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ హాస్యనటులు డాక్టర్ గౌతమ్ రాజుగారు యూనివర్సిటీ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ బిషప్ జోసెఫ్ పాలంగి స్పెషల్ గెస్ట్ మిస్సి మినిస్ట్రీస్ డైరెక్టర్ విశాఖపట్నం డాక్టర్ . గొర్లె టైటస్ ఈ సందర్భంగా అనేక సేవలను గుర్తించి రెవరెండ్ డాక్టర్ పి సుందర్ శామ్యూల్ రాజ్ రాజమండ్రి హోలీ పెంతు కోస్ట్ డైరెక్టర్ గారు వారికి మదర్ తెరిసా గోల్డ్ మెడల్ అవార్డు పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాకు సహకరించిన నన్ను గుర్తించిన న్యూ లైఫ్ ది లాజికల్ యూనివర్సిటీ వారికి ప్రత్యేకము వందనాలు తెలియజేయుచున్నాను.

## బాన్సువాడ అభివృద్ధి సృష్టికర్త స్పీకర్ పోచారం : మంత్రి వేముల

కామారెడ్డి : స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ అభివృద్ధి సృష్టికర్త అని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బీర్కూరు మండల కేంద్రం సమీపంలోని మంజీర నదిపై రూ. 48.50 కోట్లతో నూతనంగా నిర్మించిన హైలెవల్ వంతెనను స్పీకర్ పోచారంతో కలిసి మంత్రి ప్రారంభించారు.అనంతరం బీర్కూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ..స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభవృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని మంత్రి అన్నారు. మోదీ మాటలు తప్ప దేశాభివృద్ధికి చేసింది ఏమీ లేదని విమర్శించారు.బీజేపీలో చేరకుంటే ఈడీ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, బీజేపీలో చేరితే అన్ని కేసులు మాఫీ అవుతున్నాయని విమర్శించారు. ఎమ్మెల్సీ కవితపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, బీజేపీ అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు.వారి దుర్మార్గాలను కచ్చితంగా ప్రజల పక్షాన ప్రశ్నిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఆర్డీవో రాజా గౌడ్ పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలు



మధిర ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయము నందు శ్రావణ మాస ఐదవ శుక్రవారం సందర్భంగా అభిషేకం, కుంకుమార్చన పూజ అనంతరం దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు .శ్రావణ మాస ఐదవ శుక్రవారం కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినారు. పూజ చేయించుకునే భక్తులు శ్రీమాన్ శేషాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం చేయించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారుసాయంత్రం పూట పూలలంకరణతో దర్శనమిచ్చిన అమ్మవారు అమ్మవారికి పూలతో అలంకరణ దేవి అవతారంలో అలంకరణతో దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు తీసుకొని అమ్మకు కృపకు పాత్రులు అయ్యారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులు పాల్గొన్నారు.

## యుగంధర్ రావు టిఆర్ఎస్ నాయకులు పరామర్శ




ఎర్రుపాలెం ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలం ఎరుపాలెం గ్రామం డిసిసిబి బ్యాంకులో ఉద్యోగం చేసస్తాన్న ముగ్గమూడి యుగిందర్ రావు గతరాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం హాస్పటల్లో చికిత్స పొందుతున్న యుగంధర్ ని పరమశించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీ చావా రామకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు ఇనపనూరి భాస్కర రావు గొల్లమందల యాకోబు కలపాల ప్రవీణ్ గుడేటి చంద్రమౌళీశ్వర రావు పల్లె కంటి సుధీర్ పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరుచున్నారు .

## కార్మికుడి మృతికి నివాళులర్పించిన పలుగుల మాధవరెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి ఘట్కేసర్: ఘట్కేసర్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుడు నరసింహా మరణించగా అతని పార్థివ దేహం పై పుష్ప పూలమాలవేసి నివాళులర్పించాన ఘట్కేసర్ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పలుగుల మాధవరెడ్డిగారు, స్థానిక వార్డు కౌన్సిలర్ బండారి ఆంజనేయులుగౌడ్ గారు,ఈ సంధర్భంగా వైస్ చైర్మన్ లి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ చెందిన నరసింహా అనే పారిశుద్ధ్య కార్మికుడు విధులకు హాజరు అయ్యే సమయంలో గుర్తు తెలియని ద్విచక్రవాహనం నరసింహా ను డి కొట్టగా వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా క్షణాల్లో ప్రాణాలు కోల్పోయారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ లో ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడికి ఇలా అవడం చాలా బాధాకరమని, వారికి మా తరపున మరియు మున్సిపాలిటీ పాలక వర్గం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని తెలుపు వారికి రావాల్సిన డబ్బులు అతి త్వరలో అందేలా చూస్తామని తెలిపారు....ఈ కార్యక్రమంలో 13 వ వార్డు సభ్యుల ఎస్ కె జహంగీర్ , యూనియన్ నాయకులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు....

## ఆళ్లపాడు గోర్రేల సొసైటీ లబ్ధిదారులకు అవగాహన సదస్సు



బోనకల్, ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని అళ్లపాడు గ్రామ గొర్రెల సొసైటీ లబ్ధిదారులకు డాక్టర్ నాగేశ్వరరావు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమసబ్సిడి గోర్రేలు 2 వే విడత సబ్సిడీ గొర్రెలను పొందాలని ఒక లక్ష 75 వేల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని దానిలో నుంచి లబ్ధిదారుడి వాటాగా 43,750 లబ్ధిదారుల వాటాగా బ్యాంక్ అకౌంట్ ద్వారా తమ ఎకౌంటు దానితోపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కలెక్టరు ఎకౌంటు ద్వారా బ్యాంకులో డిపాజిట్ చేయాలని కోరారు. 2వ విడత వచ్చేటువంటి గోర్రేలను అందరు సద్వినియోగం చేసుకొని ఎవరైతే మిగిలిన వారు ఉన్నారో వారందరూ డిపాజిట్ చేసి గోర్రేలను పోందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు , సంఘం అధ్యక్షుడు వేంకయ్య, కార్యదర్శి కొండ, విటరున్నరి డా.. నాగేశ్వరావు, ఇన్చార్జి డా..నాగేంద్ర లబ్ధి దారులు పాల్గొన్నారు.

# ఆఫర్ నిజమైతే బన్నీ ఫ్యాన్స్ కి పండగే!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప' మూవీతో ప్రపంచ వ్యాప్తంగా భారీ క్రేజ్ ని సొంతం చేసుకున్నారు. ఈ మూవీలో తొలిసారి ఊర మాస్ పాత్రలో బన్నీ కనిపించడంతో పుష్పరాజ్ పాత్ర ప్రతీ ఒక్కరినీ విశేషంగా ఆకట్టుకుంది. సినిమాలోని శ్రీవల్లి పాటకు బన్నీ వేసిన ఫుట్ స్టెప్.. తగ్గేదేలే మేనరిజమ్..తనని ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యేలా చేశాయి. పుష్ప సిగ్నేచర్ స్టెప్ ని ప్రముఖ క్రికెటర్లు హాలీవుడ్ స్టార్స్ సైతం అనుకరించడం రీల్స్ చేయడం తెలిసిందే.త్వరలోనే 'పుష్ప' సీక్వెల్ గా రాబోతున్న 'పుష్ప ది రూల్' ని ప్రారంభించబోతున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చురుగ్గా జరుగుతున్నాయి. వచ్చే నెల నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ని భారీ స్థాయిలో పట్టాలెక్కించబోతున్నారు.ఇటీవలే లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరిపిన విషయం తెలిసిందే. ఇదిలా వుంటే బన్నీకి హాలీవుడ్ ఆఫర్ వచ్చినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. 'పుష్ప'లో బన్నీ నటనకు ఫిదా అయిపోయిన ఓ హాలీవుడ్ దర్శకుడు బన్నీతో ఓ సూపర్ హీరో మూవీని ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఇటీవల తన ఫ్యామిలీతో కలిసి న్యూయార్క్ సిటీలో జరిగిన 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూయార్క్ లోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అసోసియేషన్ వారు నిర్వహించిన భారీ పెరేడ్ కు బన్నీ మార్షల్ గా వ్యవహరించారు.దీనికి సంబంధించిన సర్టిఫికెట్ ని న్యూయార్క్ మేయర్ అల్లు అర్జున్ కు అందించిన విషయం తెలిసిందే. అయితే బన్నీ న్యూయార్క్ లో వున్నాడని తెలిసి సదరు హాలీవుడ్ డైరెక్టర్ బన్నీని ప్రత్యేకంగా కలిశారని తన సినిమా గురించి చర్చించారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై బన్నీ టీమ్ మాత్రం ఎలాంటి వివరణ ఇవ్వడం లేదు. ఇదే నిజమైతే బన్నీ ఫ్యాన్స్ కి పండగే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. ప్రస్తుతం 'పుష్ప 2' షూట్ కోసం రెడీ అవుతున్న బన్నీ హాలీవుడ్ సినిమాకు సిద్ధమేనా? ..అయితే ఆ విషయాన్ని ఎందుకు ప్రకటించడం లేదు? .. అంటే ఇది కేవలం గాసిప్ మాత్రమేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## యంగ్ టాలెంటెడ్ కి ఛాన్స్ ఇస్తున్న మాస్ రాజా!



వెండితెరపై మంచి పేరు తెచ్చుకున్న సినిమాటోగ్రాఫర్ లు ఆ తరువాత దర్శకులుగా రాణిస్తున్న విషయం తెలిసిందే. రాజీవ్ మీనన్ నుంచి కె.వి. గుహన్ ల వరకు పలువురు సినిమాటోగ్రాఫర్ లు దర్శకులుగా తమదైన శైలి మూవీస్ ని తెరకెక్కించిన మంచి పేరు తెచ్చుకున్నారు.ఇదే బాటలో మరో యంగ్ అండ్ టాలెంటెడ్ సినిమాటోగ్రాఫర్ దర్శకుడిగా తన అదృష్టాన్నిమరోసారి పరీక్షించుకోబోతున్నాడు. గతంలో నిఖిల్ నటించిన 'సూర్య వర్సెస్ సూర్య' మూవీతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు కార్తీక్ ఘట్టమనేని.అయితే ఈ మూవీ ఆశించిన ఫలితాన్ని అందించకపోవడంతో గత ఏడేళ్లుగా సినిమాటోగ్రాఫర్ గానే కొనసాగుతూ 'ప్రేమ ఇష్క్ కాదల్' కార్తికేయ ప్రేమమ్ (తెలుగు) ఎక్స్ ప్రెస్ రాజా నిన్నుకోరి చిత్ర లహరి.. రీసెంట్ గా 'కార్తికేయ 2' సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేసి మంచి పేరు తెచ్చుకున్నాడు. దాదాపు ఏడేళ్ల విరామం తరువాత మళ్లీ దర్శకుడిగా మెగా ఫోన్ పట్టబోతున్నాడు. ఇందులో మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించనున్నాడని తెలిసింది.రవితేజ నటించిన 'డిస్కోరాజా' ప్రస్తుతం నటిస్తున్న 'ధమాకా' సినిమాలకు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేశాడు. తన వర్క్ నచ్చి రవితేజ దర్శకుడిగా అవకాశం ఇస్తున్నాడని చెబుతున్నారు. ప్రస్తుతం రవితేజతో 'ధమాకా' మూవీని నిర్మిస్తున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ ప్రాజెక్ట్ ని నిర్మించబోతోంది. స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందనున్న ఈ మూవీకి 'ఈగిల్' అనే టైటిల్ ని ఫైనల్ చేశారట.ప్రస్తుతం రవితేజ బ్యాక్ టు డ్యాక్ నాలుగు ప్రాజెక్ట్ లలో నటిస్తూ బిజీగా వున్నాడు. సుధీర్ వర్మ డైరెక్ట్ చేస్తున్న 'రావణాసుర' వంశీ రూపొందిస్తున్న 'టైగర్ నాగేశ్వరరావు' త్రినాథరావు నక్కిన 'ధమాకా' చిత్రాలతో పాటు చిరు నటిస్తున్న 'వాల్తేరు వీరయ్య'లో కీలక అతిథి పాత్రలో రవితేజ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ లలో ఇప్పటికే 'ధమాకా' పూర్తయింది. 'రావణాసుర' చివరి దశకు చేరుకుంది.'టైగర్ నాగేశ్వరరావు' షూటింగ్ దశలో వుంది. వీటి తరువాతే కార్తీక్ ఘట్టమనేని మూవీ సెట్స్ పైకి వెళుతుందట. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ కోసం విదేశాల్లో లొకేషన్స్ ని వెతుకుతున్నారట. అత్యధిక భాగం విదేశాల్లో షూటింగ్ జరగాల్సి వుండటంతో అక్కడి కీలక ఘట్టాల కోసం టీమ్ లొకేషన్స్ ని వెతికే పనిలో వుందని తెలిసింది.

## తెలుగు ఆడియెన్స్ ను నిరాశ పరిచిన "కోబ్రా" మేకర్స్!




విక్రమ్ నటించిన కోబ్రా ఆగస్టు 31, 2022న గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది. అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వం వహించిన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ నిన్న లాంచ్ చేయబడింది. ఈ ట్రైలర్ అందరినీ ఆకట్టుకోవడంతో పాటు విక్రమ్ని డిఫరెంట్ గెటప్‌లలో చూపించారు. సినిమా విషయానికి వస్తే, కోబ్రా తెలుగులో కూడా అదే రోజున విడుదల కానుంది. అయితే దురదృష్టవశాత్తు, మేకర్స్ తమిళ వెర్షన్‌తో పాటు తెలుగు ట్రైలర్‌ను విడుదల చేయలేదు.మేకర్స్ నుండి వచ్చిన ఈ చర్య చాలా మంది విక్రమ్ అభిమానులను నిరాశపరిచింది. వెంటనే రిలీజ్ చేసి తెలుగు రాష్ట్రాల్లో సినిమాను ప్రమోట్ చేయాలని కోబ్రా టీమ్‌ని కోరుతున్నారు. సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్‌పై నిర్మించిన ఈ సినిమాలో విక్రమ్ సరసన కెజిఎఫ్ నటి శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంది. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సౌండ్‌ట్రాక్‌లు అందించారు.




## సమంత ప్లేస్ లో 'సీతారామం' సీత...!



కొన్నాళ్ల క్రితం నందిని రెడ్డి దర్శకత్వంలో సమంత ప్రధాన పాత్రలో ఒక లేడీ ఓరియంటెడ్ సినిమా రూపొందబోతున్నట్లుగా ప్రచారం జరిగింది. కారణం ఏంటో కానీ ఆ సినిమా ప్రచారం అయితే జరిగింది కానీ పట్టాలెక్కలేదు. అసలు ఆ సినిమా గురించి చర్చలు జరిగాయా అనే అనుమానాలు కూడా వ్యక్తం అయ్యాయి. ఇప్పుడు అదే ప్రాజెక్ట్ గురించి మళ్లీ చర్చ మొదలు అయ్యింది.నందిని రెడ్డి దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ కు చెందిన స్వప్న సినిమాస్ వారు ఆ సినిమా ను నిర్మించేందుకు సిద్ధం అవుతున్నారట. అయితే సమంత ప్లేస్ లో తమ గత చిత్రం సీతారామం హీరోయిన్ మృనాల్ ఠాకూర్ ను కన్ఫర్మ్ చేసినట్లుగా సమాచారం అందుతోంది. ఒక మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీగా నందిని రెడ్డి ఆ సినిమాను చేయబోతున్నట్లుగా సమాచారం అందుతోంది.సమంత బిజీగా ఉన్న కారణంగా ప్రస్తుతానికి నందిని రెడ్డి దర్శకత్వంలో సినిమా ను చేయడం సాధ్యం కాదని.. అందుకే ఆ స్థానంలో మృనాల్ ఠాకూర్ ను తీసుకు వచ్చినట్లుగా సమాచారం అందుతోంది. ఒక వేళ మృనాల్ ఠాకూర్ ఈ లేడీ ఓరియంటెడ్ సినిమా తో మరో విజయాన్ని టాలీవుడ్ లో తన ఖాతాలో వేసుకుంటే ఆమె స్థాయి స్టార్ హీరోయిన్ ల స్థాయికి పెరగడం ఖాయం.సీతారామం సినిమా కోసం చాలా తక్కువ పారితోషికం తీసుకున్న మృనాల్ ఇప్పుడు నందిని రెడ్డి సినిమా కోసం ఏకంగా కోటి రూపాయల వరకు పారితోషికం అందుకోబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. సీతారామం సినిమా తో ఒక్కసారి గా టాలీవుడ్ సెన్సేషన్ అంటూ పేరు దక్కించుకుని వరుసగా ఆఫర్లు దక్కించుకుంటున్న మృనాల్ వెంటనే లేడీ ఓరియంటెడ్ సినిమా చేయడం కరెక్టా అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు.నటిగా మంచి గుర్తింపు దక్కించుకుని ఇప్పుడు కమర్షియల్ హీరోయిన్ గా టాలీవుడ్ లో జెండా పాతేందుకు ప్రయత్నిస్తున్న మృనాల్ ఠాకూర్ కి నందిని రెడ్డి లేడీ ఓరియంటెడ్ సినిమా ఎంత వరకు ఉపయోగదాయకం అవుతుంది అనేది చూడాలి. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



## వైరల్ గా మారిన అనసూయ భరద్వాజ్ లేటెస్ట్ ట్వీట్స్.!

తెలుగు స్మాల్ స్క్రీన్ దగ్గర తన గ్లామ్ షో తో యాంకర్ గా తనదైన ముద్ర వేసుకున్న అనసూయ భరద్వాజ్ కోసం అందరికీ తెలిసిందే. అయితే అనసూయ అక్కడ వెండితెరపై కూడా క్లిక్ అయ్యింది. ఇక దీనితో పాటుగా పలు అంశాలకి సంబంధించి సోషల్ మీడియాలో కూడా అనసూయ విషయంలో కొన్ని కాంట్రవర్సీ ట్వీట్స్ కూడా వైరల్ అవుతూ వస్తుంటాయి. అలాగే తాజాగా ఆమె చేసిన కొన్ని ట్వీట్స్ సోషల్ మీడియాలో ఆసక్తిగా మారాయి. లేటెస్ట్ గా వచ్చిన ఓ సినిమా ఫలితాన్ని బట్టి ఈ ట్వీట్స్ చేసినట్టుగా అందరికీ అర్థం కాగా ఇప్పుడే ఎందుకు ఇలా చేయడం అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# కంప్లీట్ గా లుక్ మార్చేసిన కిరణ్ అబ్బవరం!



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి సక్సెస్ అయిన నటుడు. కుర్ర హీరోల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నాడు. యూత్ ని అట్రాక్ట్ చేసే కథలతో మరింత దగ్గరవుతున్నారు. సీమ కుర్రాడు చిచ్చర పిడుగుల దూసుకుపోతున్నాడు. ఇప్పుడిప్పుడే అగ్ర నిర్మాణ సంస్థల్లో అవకాశాలు సైతం అందుకుంటున్నాడు.'రాజా వారు రాణి గారు' మొదలైన అబ్బవరం ప్రయాణం దేదీప్యమానంగా సాగిపోతుంది. తాజాగా ఈ యంగ్ హీరో కొత్త ఫోటో షూట్ లో స్టైలిష్ గా ఎలివేట్ అవుతున్నాడు. యంగ్ హీరో కళ్ల అద్దాలు..సూట్ లో సరికొత్త స్టైలిష్ లుక్ ఆకట్టుకుంటున్నాడు. పక్కనే ఓల్డ్ అంబాసిడర్ కార్ నుంచి వస్తోన్న పొగలు కంప్లీట్ బ్లాక్ లో షూట్ చేసిన వింటేజ్ లుక్ ఆద్యంతం అబ్బవరంని హైలైట్ చేస్తుంది.ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. యంగ్ హీరో అభిమానుల్ని ఆకట్టుకుంటుంది. ఈ లుక్ యంగ్ హీరోలో ఓ ఛేంజ్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకూ స్క్రీన్ పై మాత్రమే కనిపించే కిరణ్ ఫోటో షూట్ తో కొత్త అవకాశాలకి దారి తేసే ఛాన్సుంది. అయినా సీమ హీరోకి అంతగా శ్రమపడాల్సిన పనిలేదు. పస్తుతం యంగ్ హీరో చేతిలో కొన్ని ప్రాజెక్ట్స్ లు ఉన్నాయి. గీతా ఆర్ట్స్ .. మైత్రి మూవీ మేకర్స్ లాంటి అగ్ర నిర్మాణ సంస్థలలో సినిమాలు చేస్తున్నాడు. మంచి కంటెంట్ ఉన్న కథలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకునే నిరంతరం శ్రమిస్తున్నాడు.యంగ్ హీరోకి యువతలో ఇప్పుడిప్పుడే మంచి ఫాలోయింగ్ బిల్డ్ అవుతుంది. ఆ ఫాలోయింగ్ ని ఎన్ క్యాష్ చేసుకునే ఐడియాలజీని వర్కౌట్ చేసస్తూ ముందుకెళ్తున్నాడు. ఇటీవలే కిరణ్ 'సమ్మతమే' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం'నేను మీకు బాగా కావాల్సినవాడిని' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇప్పటికే రిలీజైన అయిన టీజర్ .. పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాకి అన్ని వైపులా పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతుంది.

# బెల్లంకొండ పెద్దబ్బాయి మరోటి సైన్ చేశాడోచ్



బెల్లంకొండ సురేష్ తన ఇద్దరు కొడుకులను కూడా హీరోలుగా పరిచయం చేశాడు. ఇప్పటికే పెద్దబ్బాయి బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వరుసగా సినిమాలు చేస్తూ ఉన్నాడు. ప్రస్తుతం ఏకంగా బాలీవుడ్ లో తెలుగు సూపర్ హిట్ చిత్రం 'చత్రపతి' ని రీమేక్ చేస్తున్న విషయం తెల్సిందే. రాజమౌళి సినిమా అది కూడా ప్రభాస్ పాత్రను బెల్లంకొండ బాబు చేస్తున్న నేపథ్యంలో ఆసక్తి నెలకొంది.చత్రపతి హిందీ రీమేక్ కు వి వి వినాయక్ దర్శకత్వం వహిస్తూ ఉండగా పెన్ స్టూడియో బ్యానర్ వారు హిందీ లో భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ పూర్తి అయిన ఈ సినిమా ను డిసెంబర్ లో విడుదల చేసే విషయమై చర్చలు జరుపుతున్నారు. మరో వైపు తెలుగు లో మరిన్ని సినిమాలను చేసేందుకు బెల్లంకొండ బాబు కథలు వింటూనే ఉన్నాడు.తాజాగా బెల్లకొండ సాయి శ్రీనివాస్ కొత్త సినిమాకు సైన్ చేశాడట. గతంలో నిఖిల్ హీరోగా రూపొందిన అర్జున్ సూరవరం సినిమాకు దర్శకుడిగా వ్యవహరించిన టిఎన్ సంతోష్ దర్శకత్వంలో ఒక సినిమాను చేసేందుకు బెల్లంకొండ బాబు ఓకే చెప్పాడు. వీరిద్దరి కాంబోలో సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది.తెలుగు లో రూపొందబోతున్న ఈ సినిమా ను పాన్ ఇండియా స్థాయి లో విడుదల చేసేలా సినిమా కాన్సెప్ట్ ఉంటుందని యూనిట్ సభ్యులు అంటున్నారు. ఒక వేళ చత్రపతి రీమేక్ సినిమా కనుక హిందీలో సూపర్ హిట్ అయితే సంతోష్ దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమా ను హిందీలో డబ్ చేసి భారీ ఎత్తున విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సాలిడ్ సూపర్ హిట్.. కమర్షియల్ బ్లాక్ బస్టర్ లేకుండానే వరుసగా బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆయన ప్రస్తుతం చేస్తున్న సినిమాలు అయినా కమర్షియల్ గా బెల్లంకొండ బాబుకు బ్రేక్ ను ఇస్తాయా అనేది చూడాలి.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989